# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT

9948686969

9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం06 జనవరి 2025


Digital Edition



## బుద్ధి మార్చుకోకపోతే పోయేది పాతాళానికే..





ప్రజా గొంతుక డెస్క్ కెటీఆర్ తెలుగు తెలిసిన వాడిని కాదు.. తెలంగాణ గురించి తెలిసిన వాడిని అడ్మిన్ గా పెట్టుకో.. ఇలాంటి అడ్డగోలు రాతలు రాయమంటే వాళ్లే నీకింత గడ్డి పెట్టేవాడని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ పై విమర్శలు చేస్తూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ట్వీట్ కు చామల కౌంటర్ ఇచ్చారు. రైతుల విషయంలో మీకు, మాకు పోలికా..? వరి వేస్తే ఉరే అన్న మీరు ఎక్కడ..? రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక ధాన్యం రికార్డు సృష్టించిన మేమెక్కడ..? అని ప్రశ్నించారు. రైతులకు రూ.లక్ష రుణమాఫీ అని చెప్పి ఐదేండ్లు వంచించిన మీరెక్కడ..? మాటిచ్చిన ఏడాదిలోపే రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసిన మేమెక్కడ అంటూ కేవలం పెట్టుబడి సాయం పేరుతో రాళ్లు, రప్పలకు రూ.22వేల కోట్లు మింగిన మీరు ఎక్కడ..? పండించే ప్రతీ భూమికి రూ.12వేల రైతు భరోసాతో పాటు రూ.500 బోనస్, పంట బీమా, పంట నష్టపరిహారం, సబ్సీడీ విత్తనాలు కల్పిస్తున్న మేమెక్కడ..? అని ప్రశ్నించారు. అసెంబ్లీలో జాడిచ్చి తన్ని.. పార్లమెంట్ లో పాతరేసిర్రు అంటూ.. ఇంకా మీ బుద్ధిమార్చుకోకపోతే పోయేది పాతాళానికే అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు ఎంపీ చామల.





'శీష్‌మహల్' కోసం పెట్టిన ఖర్చులు

## చూస్తే మీకు కళ్లు బైర్లు కమ్ముతాయ్

ప్రజా గొంతుక డెస్క్ కోవిడ్-19 సమయంలో ఢిల్లీ ప్రజలు బాధపడుతుంటే.. కేజ్రీవాల్ మాత్రం శీష్‌మహల్‌ను నిర్మించుకునే పనిలో నిమగ్నమయ్యారు. శీష్‌మహల్ కోసం పెట్టిన ఖర్చు చూస్తుంటే కళ్లు బైర్లు కమ్ముతాయి.ప్రజల సంక్షేమం కంటే ఆయనకు విలాసాలు కావాల్సి వచ్చిందంటూ ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు.ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ నమో భారత కారిడార్ ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్, ఢిల్లీలోని న్యూ అశోక్ నగర్ మధ్య నమో భారత్ ఆర్ఆర్‌టీఎస్ కారిడార్‌లో 13 కిలోమీటర్ల అదనపు సెక్షన్‌ను ప్రారంభించారు. అనంతరం మోదీ ప్రసంగించారు.మోదీ మాట్లాడుతూ..'ఆప్ ప్రభుత్వం 10 ఏళ్లను వృథా చేసింది. భారత్ ఆకాంక్షలు నెరవేరాలంటే ఢిల్లీ అభివృద్ధి అవసరం.అది బీజేపీతోనే సాధ్యం. ఢిల్లీ ప్రజలకు ఆపద స్పష్టంగా ఉంది. అందుకే ఇక్కడ మోదీ.. మోదీ అనే పేరు మాత్రమే ప్రతిధ్వనిస్తుంది. 'ఆప్దా నహీ సాహేంగే, బాదల్ కే రహేంగే'(మేం ఆపదను సహించం..మార్పు తీసుకొస్తాం)'అని వ్యాఖ్యానించారు.

## 11 నుంచి 17 వరకు..
### స్కూళ్లకు సంక్రాంతి సెలవులు



ప్రజా గొంతుక డెస్క్ సంక్రాంతి పండుగనుపురస్కరించుకుని ఈ నెల 13 నుంచి 17 వరకు పాఠశాలలకు విద్యాశాఖ సెలవులిచ్చింది.నెల 11 రెండో శనివారం, 12న ఆదివారం కావడంతో అదనంగా రెండు రోజులు సెలవులొచ్చాయి. దీంతో 7 రోజులు సెలవులు ఇచ్చినైట్లైంది.క్రిస్మస్, బాక్సింగ్‌డే, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణంతో డిసెంబర్ చివరలో వరుసగా మూడురోజులు సెలవులొచ్చాయి. విద్యార్థులు సెలవుల నుంచి తేరుకునే లోపే మళ్లీ సంక్రాంతి సెలవులొచ్చేస్తున్నాయి. ఈ నెల 18(శనివారం) నుంచి పాఠశాలలు తిరిగి తెరుచుకుంటాయి. 19న ఆదివారం కావడంతో మళ్లీ సెలవు

## వారందరికీ రూ. లక్ష..

ప్రజా గొంతుక డెస్క్ సివిల్స్ మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించి.. ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కులను సీఎం రేవంత్ అందించారు. 20 మంది అభ్యర్థులకు ఒక్కొకరికి లక్ష రూపాయల చెక్కును ఇచ్చారు.సింగరేణి సంస్థ నుంచి ఈ ఆర్థిక సాయం అందించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ ఆర్థిక సహాయం సివిల్స్ అభ్యర్థులకు ఎంతో ఉపయోగపడుతుందని డిప్యూటీ సీఎం భట్టి అభిప్రాయపడ్డారు.అత్యంత వెనుకబడిన బిహార్ నుంచి సివిల్స్‌కు అత్యధికంగా ఎంపికవుతున్నారు. బిహార్‌లో ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్లే ఎక్కువ మంది సివిల్స్‌కు ఎంపికవుతున్నారని సీఎం రేవంత్ అన్నారు. అలాంటి సహకారం అందించాలనే ఆలోచనతోనే సివిల్స్ అభ్యర్థులకు ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు. ఇది ఆర్థిక సాయం కాదు. అభ్యర్థులకు అందిస్తున్న ప్రోత్సాహంగా భావించాలన్నారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులు ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా రాష్ట్రానికి సేవ చేయాలన్నారు.గ్రూప్ 1 సహా అనేక ఉద్యోగాల భర్తీ చేస్తుంటే.. నిరుద్యోగులను రెచ్చగొట్టి కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని సీఎం రేవంత్ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55వేల 143 ఉద్యోగాలు ఇచ్చాం. గతంలో ఎన్నడూ లేని విధంగా 563 గ్రూప్ 1 ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. ఇన్ని ఉద్యోగాలు ఇస్తుంటే తట్టుకోలేక.. ప్రతిపక్షాలు అడ్డుకునే కుట్ర చేస్తున్నాయని సీఎం రేవంత్ ఆరోపించారు. గ్రూప్ 1పై కుట్రలన్నీ ఛేదించి పరీక్షలు నిర్వహించాం. మార్చి 31 లోపు ఈ నియామకాలు పూర్తి చేస్తామన్నారు సీఎం రేవంత్.



## భారీ మంచు తుపాను..



ప్రజా గొంతుక డెస్క్ అమెరికా ముంగిట భారీ మంచు తుపాను ముప్పు పొంచి ఉంది. దీంతో అనేక రాష్ట్రాల్లో భారీ స్థాయిలో మంచు, వర్షంతోపాటు అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి.ఈ దశాబ్దిలోనే అతి తీవ్ర తుపానుగా వాతావరణశాఖ అంచనా వేస్తోంది. దాదాపు పదిహేనుకుపైగా రాష్ట్రాలపై దీని ప్రభావం ఉండనుందని.. సుమారు 6కోట్ల మంది ప్రభావితమయ్యే అవకాశం ఉందని సమాచారం.మధ్య అమెరికాలో మొదలైన శీతల తుపాను తూర్పు దిశగా కదలనున్నట్లు నేషనల్ వెదర్ సర్వీస్ వెల్లడించింది. పోలార్ వర్టెక్స్ కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. మిస్సోరీ నుంచి మధ్య అట్లాంటిక్ వరకు ఇది విస్తరించనుందని, గడిచి దశాబ్దిలోనే అతి తీవ్ర శీతల తుపానుగా మారనున్నట్లు అంచనా వేసింది. ఈ ప్రాంతాల్లో ప్రయాణం ప్రమాదకరంగా ఉండనుందని పేర్కొంది. మరోవైపు అమెరికాలో 2011 తర్వాత అత్యంత శీతల జనవరిగా నిలవనుందని ప్రైవేటు వాతావరణ విభాగం 'అక్యూవెదర్' కూడా అంచనా వేసింది. దీని తీవ్రత వారం పాటు ఉండనున్నట్లు తెలిపింది.వాతావరణశాఖ హెచ్చరికలతో అనేక రాష్ట్రాలు అప్రమత్తం అయ్యాయి. కెంటకీ, వర్జీనియా, కాన్సాస్, ఆర్కాన్సాస్ రాష్ట్రాలు ఇప్పటికే ఎమర్జెన్సీ విధించాయి. ప్రతికూల వాతావరణాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని మేరీల్యాండ్ గవర్నర్ కూడా ప్రకటించారు. మిస్సిస్సిపీ, ఫ్లోరిడా వంటి దక్షిణాది రాష్ట్రాలు కూడా ప్రమాదకర చలి వాతావరణం ఉంటుందని హెచ్చరించాయి. మిస్సోరీ, ఇల్లినోయీలో భారీ మంచు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

## ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ గురువు కేసీఆర్



ప్రజా గొంతుక డెస్క్ ఇచ్చిన హామీలపై ప్రజల దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం%ొ% బీఆర్ఎస్ ను మించి పోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు.అధికారంలోకి వచ్చి ఏడాదైనా 6 గ్యారంటీలను అమలు చేయకుండా కాళేశ్వరం కమిషన్, విద్యుత్ కమిషన్, ఫోన్ ట్యాపింగ్ కేసు, డ్రగ్స్ కేసు అంటూ ప్రతినెలా ఏదో అంశంపై ప్రచారం చేసుకుంటూ పబ్బం గడుపుతున్నారని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికలు తలమీదకు వస్తుండటంతో%ొ% కొత్తగా రైతు భరోసా పేరుతో మరో కొత్త డ్రామాకు తెరలేపారని విమర్శించారు.

# జర్నలిస్టుల కు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం జర్నలిస్టు ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ నల్లబ్యాడ్జీలు పెట్టుకొని చర్లలో జర్నలిస్టులకు ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని.శనివారం రాత్రి జర్నలిస్టులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.అంబేద్కర్ సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సెంటర్, గాంధీ సెంటర్,పోలీస్ స్టేషన్ సెంటర్ల మీదుగా తిరిగి అంబేద్కర్ సెంటర్ వరకు జరిగింది.జర్నలిస్టు హంతకులను వెంటనే అరెస్టు చేయాలి.హంతకులను కఠినంగా శిక్షించాలి.జర్నలిస్టు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. జర్నలిస్టులకు పాలక ప్రభుత్వాలు రక్షణ కల్పించాలి.జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి.అని జర్నలిస్టులు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా చర్ల సీనియర్ జర్నలిస్టులు దొడ్డా ప్రభుదాస్,గడ్డం మణికుమార్,తోటమల్ల రమణమూర్తి,తదితరులు మాట్లాడుతూ.ముఖేష్ చంద్రాకర్కిచర్ల జర్నలిస్టులతో సత్సంబంధాలు ఉన్నాయని,రాజీలేని ధోరణితో వార్తలను పబ్లిష్ చేయడంలో ముఖేష్కి సాటి మరొకరులేరని,నికార్సైన జర్నలిజానికి నిలువెత్తు సాక్ష్యం ముఖేష్ చంద్రకర్ అని,అది జీర్ణించుకోలేకనే కసితో ముఖేష్ను దుర్మార్గులు హత్య చేసినట్లుగా తేటతెల్లమౌతోందని అన్నారు.ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం వెంటనే చంద్రాకర్ని చంపిన వారిని అరెస్టుచేసి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించి ఇలాంటి దుర్మార్గాలకు చోటులేకుండా చర్యలు తీసుకోవాలని చర్ల మండల జర్నలిస్టులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రమణారావు,చిట్టిమల్ల శేషగిరి,జె.మురళి.గణపతి, రాంబాబు,తోటమల్ల కృష్ణ మహబూబ్,సుదర్శన చారి.బోళ్ళ వినోద్,చారి బ్రదర్స్, ప్రవీణ్ లక్ష్మణ్,సందీప్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రమశిక్షణతో చదువుపై ద్రుష్టి పెట్టాలి.సి.ఐ రాజువర్మ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలో రేగుంట యూత్ క్రికెట్ నాలుగు మండలాల స్థాయి టోర్నమెంట్ సి.ఐ.రాజువర్మ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.సి.ఐ.రాజువర్మ మాట్లాడుతూ ముందుగా అందరికి నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.యువత చెడుమార్గం వైపు వెళ్లకుండా,మద్యం,సెల్ ఫోన్ వంటి వాటికి బానిస అవ్వకుండా చదువుపై ద్రుష్టి పెట్టాలని,చదువు మధ్యలో ఆపొద్దని, ఎంత గొప్ప క్రీడాకారుడు అయినా ఒకరోజు రిటైర్మెంట్ తప్పదని చదువుతో మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు.ఎన్ని సమస్యలు,ఎంత ఒత్తిడి ఉన్నా క్రీడాకారులు ఆత్మహత్య చేసుకోరని, ఎందుకంటే వాళ్ళు ఫైటర్స్ అని ఒక మ్యాచ్ ఓడిపోతే ఎందుకు ఓడిపోయామో తెలుసుకొని ఆ తప్పు సరిదిద్దుకుంటారని అందుకే వారిని ఫైటర్స్ అంటారని తెలిపారు. గెలుపు ఓటములు ఆటలో సహజమే అని క్రమశిక్షణతో ఆడాలని, ఆటలతో పాటుగా చదువుపై శ్రద్ధ పెట్టి, చదివేటప్పుడు సంపాదన గురించి ఆలోచన చేయకుండా చదువు కొనసాగించాలని,చిన్న చిన్న కోరికలు సెల్ ఫోన్,బైక్,మద్యం వంటి వాటికి బానిస అవ్వకుండా ఒక గోల్ పెట్టుకుని సాధించి ఆదర్శంగా నిలవాలని అన్నారు.అనంతరం ఎస్ ఐ నర్సిరెడ్డి మాట్లాడుతూ ఇండియా టీమ్ లో స్థానం కోల్పోయిన పృథ్విషా వయసు ఎంత అని అతనికన్నా చిన్న వయసు నితీష్ కుమార్ రెడ్డి,జైస్వాల్ వంటి యువకులు బోర్డర్ గవాస్కార్ ట్రోఫీ కి సెలెక్ట్ అయ్యి ఇండియా టీమ్ లో ఆడారని,యువత చెడుమార్గంలో వెళ్లకుండా క్రమశిక్షణతో మెలగాలని తగు సూచనలు చేశారు.మొదటి మ్యాచ్ దేవానగరం,పెద్ద ముడిసీలేరు మ్యాచ్ ను సి ఐ రాజువర్మ టాస్ వేసి ప్రారంభించారు.

## పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి ప్రసాద్:







పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారుస్టేషన్ ఘనపూర్ మండలం కోమటి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పేద ప్రజలకు అత్యాధునిక వసతులతో కూడిన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు అతి త్వరలో నియోజకవర్గ కేంద్రంలో 46కోట్లతో 100పడకల అస్పత్రి నిర్మించుకో బోతున్నామని తెలిపారు నియోజకవర్గంలో ఇప్పటి వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని మరో మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రతిపాదనలు పంపించినట్లు వెల్లడించారు ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ కు వెళ్లే 4ఎల్ ప్రధాన కాలువకు సిసి లైనింగ్ చేయడానికి 148కోట్లు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయాన్ని తెలిపారు ఈ యాసంగి లోగ కోమటి గూడెం గ్రామానికి గోదావరి జలాలు అందిస్తానని హామీ ఇచ్చారు వెంటనే జనగామ డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పిస్తానని అన్నారుఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మున్సిపల్ కార్మికుల ధర్నా

కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలి – ఇన్సూరెన్స్ రూ. 10 లక్షలు అందించాలి – డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి

రంగా రెడ్డి జిల్లా మున్సిపల్ కార్మికుల సంఘం సలహాదారులు డీ. నాగేష్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో






సీఐటీయూ ఆధ్వర్యంలో శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మున్సిపల్ కార్మికులు తమ హక్కుల కోసం ఆదివారం రెండో రోజు కూడా ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా మున్సిపల్ కార్మికుల సంఘం సలహాదారులు డీ. నాగేష్, జిల్లా కమిటీ సభ్యులు పి. జయందర్, మండల అధ్యక్షుడు టీస్. ప్రవీణ్, ఉపాధ్యక్షుడు ఈస్. రవి, పి. యాదమ్మ, ఆర్. ఇంద్ర, సంపత్ సాగర్, సత్తయ్య, చంద్రయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.డీ. నాగేష్ మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులందరిని పర్మనెంట్ చేయడంతో పాటు కనీస వేతనాన్ని రూ. 26,000గా పెంచాలని, ఇన్సూరెన్స్ రూ. 10 లక్షలు అందించాలనీ, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం జనవరి 6, 2025న చలో కలెక్టరేట్ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నా ద్వారా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, న్యాయం పొందే వరకు పోరాటం చేస్తామని కార్మికులు స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ప్రజల పాలిట వరం

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన దేశపగా సురేష్ (%ూ/శీ% రాములు)కు రూ. 60,000/- తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధి, మంజూరు చేసిన చెక్కును రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ ఆదివారం ఆయన నివాసంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిట పేదలకు ఆర్థికంగా ఎంతో సాయం చేస్తున్న గొప్ప పథకమని, దీనివల్ల వారి జీవితాలు,మెరుగుపడుతున్నాయని అన్నారు.లబ్ధిదారు దేశపగా సురేష్, ఈ సహాయం కోసం ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కే. చంద్ర రెడ్డి, నిరటి రాజు ముదిరాజ్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. వీరందరూ ప్రభుత్వ పథకాలను పేదలకు చేరువ చేసే ఎమ్మెల్యే ప్రయత్నాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో అనేగౌని శ్రీధర్ గౌడ్, కుమార్ యాదవ్, కే. దేవేందర్, నజీర్, డి. బిక్షపతి, సమీర్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం పేదలకు నిత్యావసరాల విషయంలో అండగా నిలిచే ప్రభుత్వ విధానాలను ప్రోత్సహించినందుకు ప్రశంసనీయమైంది.సి.ఎం రిలీఫ్ ఫండ్ పేదలకు గొప్ప వరం లాంటిది: ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన దేశపగా సురేష్ (%ూ/శీ% రాములు)కు రూ. 60,000/- సి.ఎం రిలీఫ్ ఫండ్ నిధుల నుంచి మంజూరు చేసిన చెక్కును రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ ఆదివారం ఆయన నివాసంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సి.ఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆర్థికంగా ఎంతో సాయం చేస్తున్న గొప్ప పథకమని, దీనివల్ల వారి జీవితాలు,మెరుగుపడుతున్నాయని అన్నారు.లబ్ధిదారు దేశపగా సురేష్, ఈ సహాయం కోసం ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కే. చంద్ర రెడ్డి, నిరటి రాజు ముదిరాజ్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. వీరందరూ ప్రభుత్వ పథకాలను పేదలకు చేరువ చేసే ఎమ్మెల్యే ప్రయత్నాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో అనేగౌని శ్రీధర్ గౌడ్, కుమార్ యాదవ్, కే. దేవేందర్, నజీర్, డి. బిక్షపతి, సమీర్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం పేదలకు నిత్యావసరాల విషయంలో అండగా నిలిచే ప్రభుత్వ విధానాలను ప్రోత్సహించినందుకు ప్రశంసనీయమైంది.

# పద్మశాలి బంధువులారా అందరికీ వందనములు

ప్రజా గొంతుక జనవరి 5 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ




ప్రజలకు వాక్ స్వాంతంత్రము సామాజిక స్వాతంత్రము లేని నిరంకుశ పరిపాలనలోనే మన సమాజ పెద్దలు ధైర్య సాహసాలతో 1921 సం?లోనే 'అఖిల భారత పద్మశాలి సంఘం' ను స్థాపించి మన ఐకమత్యమును సభ్య సమాజమునకు చాటినాము. అకాలంలోనే రాజులకు, పెత్తందార్లకు, పెట్టుబడి దారుల యొక్క బెదిరింపులకు భయపడక సంఘం స్థాపించి సభలు, సమావేశాలు నిర్వహించడము సామాన్య విషయము కాదు. నేటి యువతరం ఈ దిశగా ఆలోచించాల్సిన అవసరము ఎంతైనా ఉంది.మన సంఘాల మనుగడకు, ఐకమత్యానికి మన సంఘం పూర్వపు మార్గదర్శకులు, స్వాతంత్ర సమరయోధులు, మాజీ మంత్రివర్యులు, తెలంగాణ పోరాట యోధులు, స్ఫూర్తి ప్రదాత, పూజ్యనీయులు కీ?శే? శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి మరియు వారి సహచర బృందం కృషి, స్వాతంత్ర్య నిర్మాణానంతరము పద్మశాలి సమాజ గౌరవ ప్రదమైన స్థాయిలో నిలిచింది. అందుకు నీతి, నిజాయితీ, పట్టుదల నాయకత్వమే ప్రధాన కారణము. ఎన్ని అవరోధాలు, ఆటంకాలు, ఆటుపోట్లు, ఎదురైనా సమాజ శ్రేయస్సుకై నిరంతరం పనిచేయడం కీ?శే? శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మార్గదర్శకము వారి ఆశీర్వాద బలమే ప్రధాన కారణమని చెప్పవచ్చు.నేటి పరిస్థితులలో రాజకీయ ప్రాబల్యము తగ్గి ఎంతో క్లిష్ట పరిస్థితుల ఎదుర్కొంటున్న ఈ తరుణంలో ఈ సమాజంలో నేటి మన పరిస్థితి ఏమిటి? మన స్థానమెక్కడ? మన హక్కులేమి? మొదలగు అనేక ప్రశ్నలు ఉత్పన్నమౌతున్నాయి. వీటిన్నిటికీ పరిష్కారాలు కనుగొనుటకు మేధావులు, విజ్ఞులు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రతినిధులతో ముఖా ముఖి చర్చలతో మన చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారానికి, వ్యవస్థ ఉజ్వల భవిష్యత్తుకై పద్మశాలి మహాసభలు నిర్వహించాలని నిర్ణయించడమైనది.అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ కందగట్ల స్వామి ఆధ్వర్యంలో మన హక్కుల సాధనకు మరొక్కమారు మనమంతా ఏకతాటిపైకి రావలసిన అవశ్యకత ఎంతైనా ఉందని గుర్తించి, అఖిల భారత పద్మశాలి సంఘం మరియు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం సంయుక్తంగా మార్చి 09. 2025లో పద్మశాలి సంఘ మహాసభలు నిర్వహించి, మన సమస్యలను సంఘ ఐక్యతను ప్రభుత్వాల దృష్టికి తీసుకపోయి వాటి పరిష్కారానికి, సమాజ ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలని పట్టుదలగా తీసుకోవడమైనది.ఇందుకొరకు గ్రామ పట్టణాల నుండి పద్మశాలీయులంతా ప్రభంజనంగా ఈ సమావేశములకు హాజరై జయప్రదం చేసి సంఘ ఐక్యతను చాటాలని కోరుచున్నాము. తిరందాస్ వేణుగోపాల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అఖిలభారత పద్మశాలి సంఘం అనుబంధం

# ఏప్రిల్ లో జరిగే భవన నిర్మాణ సంఘం తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేదాం

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పిలుపు

ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో





భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలు,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు 2025 ఏప్రిల్ 21 మరియు 22 తేదీలలో తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం నిర్వహించనున్న నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సమావేశం, శంషాబాద్ లోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జర్మినై, దాసరి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల లేబర్ అడ్డా వద్ద మౌలిక సదుపాయాల లోపం, మంచినీరు మరియు టాయిలెట్లు లేకపోవడం వల్ల కార్మికులు ఎదుర్కొంటున్న అవస్థలను తప్పనిసరిగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.అలాగే, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఇప్పటివరకు పరిష్కారం కోసం ప్రభుత్వానికి, అధికారులకు తీసుకెళ్లిన అంశాలు సజావుగా పరిష్కరించబడకపోవడం, అధికారుల నిర్లక్ష్యాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.2025 ఏప్రిల్ 21, 22 తేదీలలో శంషాబాద్ లో జరిగే రాష్ట్ర మహాసభల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, చర్చించడానికి మరియు భవిష్యత్తు కార్యాచరణ కోసం పథకాలను రూపొందించడానికి సమీక్ష జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామెడి శేఖర్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మల్లేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే చంద్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు హరి సింగ్ నాయక్, జిల్లా నాయకులు కేతరాజు, నరసింహ, నగ్రగిరి సక్రు నాయక్, బాబురావు, స్వామి గిలక రాజు, ఎం. డి. షకిల్ తదితరులు పాల్గొన్నారు.ఇప్పుడు మనందరం కలిసి, ఈ మహాసభలను విజయవంతం చేద్దాం!



# రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఆర్ గణేష్ గుప్తా
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

హైదరాబాద్‌లోని చంపాపేట్‌లో జరిగిన రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహా సభ, మహిళ సభ, యువజన సంఘం, వాసవి సేవా దళ, రాజకీయ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఆర్య వశ్య సీనియర్ నాయకులు ఆర్.గణేష్ గుప్తా హాజరయ్యారు.ఈ సందర్భంగా షాద్ నగర్ పట్టణానికి చెందిన గందే సురేష్ గుప్తా ను రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షులుగా నామినేట్ చేసినందుకు ఎమ్మెల్యే శంకర్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న లో షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి,జగదీశ్వర్,కల్వ యాదగిరి,ఉప్పల శ్రీనివాస్,యంసాని శ్రీనివాస్,రాహుల్‌తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మీ-షాదీ ముభారక్ చెక్'ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ప్రజా పరిపాలనలో భాగంగా ప్రజాప్రభుత్వం నిరుపేదలైన తెలంగాణ అడబిడ్డల వివాహనిమిత్తం సహాయర్థంగా అందించే కళ్యాణలక్ష్మీ-షాదీ ముభారక్ పథకాలకు సంబంధించి నేడు చర్ల మండల పరిధిలోని అర్హులైన 20 మంది అడబిడ్డలకు సుమారు రూ?? 20,00,346/- లను స్థానిక అధికారులు మరియు నాయకుల సమన్వయంతో తహశీల్దార్ కార్యాలయం వేదికగా సంబధిత లబ్ధిదారులకు సహాయక చెక్కులను అందజేసిన ప్రియతమ నాయకులు.భద్రాచలం శాసనసభ్యు లు తెల్లం వెంకటరావు"ఈ కార్యక్రమంలోమండల సంబధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక లబ్ధిదారులు, యువజన శ్రేణులు,పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# శరవేగముగా అరూరు శివాలయం పనులు

వలిగొండ జనవరి 5 ప్రజా గొంతుక ప్రతినిధి.

వలిగొండ మండలంలోని అరూరు శివాలయ ఆలయ పనులు శరవేగంగా జరుగుతుండడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు ఆదివారం గర్భగుడి గుమ్మం నిలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. చిట్టేడి జనార్ధన్ రెడ్డి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్ తదితరలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన శంకర్ గౌడ్

వలిగొండ జనవరి 5. ప్రజా గొంతుక ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా అప్పిగూడలోని లక్ష్మారెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాద శంకర్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు శుభాకాంక్షలు తెలిపిన వారిలో దేశ బోయిన బాలస్వామి యాదవ్ మహమ్మద్ జాని తదితరులు పాల్గొన్నారు



# మునుగోడు నియోజకవర్గంలో ఇటీవల మళ్లీ ఫ్లోరైడ్ జాడలు బయట పడుతున్నాయి

నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధ చూపాలివేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలి /మిషన్ భగీరథ అధికారుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

రాబోయే వేసవి కాలంలో ఎటువంటి తాగునీటి సమస్య లేకుండా చూడాలని.ఎక్కడ కూడా తాగునీటి ఎద్దడి రాకుండా ఇప్పటినుండే ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఇటీవల కాలంలో మునుగోడు నియోజకవర్గం లో మళ్లీ ఫ్లోరైడ్ జాడలు బయటపడుతున్నాయని నాణ్యమైన త్రాగునీరు అందించడానికి ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అధికారులని ఆదేశించారు.రోజురోజుకు మునిసిపాలిటీలలో పట్టణీకరణ పెరిగిపోతుందని పెరిగిన పట్టణీకరణకు అనుగుణంగా తాగునీటి సరఫరా అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మిషన్ భగీరథ పథకము తీసుకొచ్చినప్పటికీ ప్రైవేటు ఆర్ ఓ ఆర్ ప్లాంట్ల నుండి ప్రజలు నీటిని కొనుగోలు చేసుకుంటున్నారని గుర్తు చేశారు.మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాల నుండి గ్రామాలలో ఉన్న ఓవర్ హెడ్ నీటి ట్యాంకుల వరకు నేటి సరఫరా విషయంలో తలెత్తుతున్న సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని. గ్రామాలలోని నీటి ట్యాంకుల నుండి ప్రతి ఇంటికి వెళ్లే అంతర్గత పైపులైన్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.రాబోయే కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సరఫరా చేసే నీటి సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. గ్రామాలలోని బోరు నీళ్లు మిషన్ భగీరథ నీళ్లు కలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు... పంపుల సామర్థ్యం, నీటి సరఫరా సామర్థ్యం పెంచడానికి కావలసిన నిధులను అనుమతులను తాను తీసుకొస్తానని హామీ ఇచ్చారు.రాబోయే కాలంలో ప్రతి ఇంటికి నాణ్యమైన శుద్ధిచేసిన మిషన్ భగీరథ నీటిని అందించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ జిల్లా ఆర్డబ్ల్యూఎస్ సీఈ వెంకటేశ్వర్లు, యాదాద్రి జిల్లా ఎస్ ఈ కృష్ణయ్య, చౌటుప్పల్ ఈ ఈ లక్ష్మీనారాయణ, భువనగిరి ఈఈ కరుణాకర్, నల్గొండ ఈ ఈ శాంతి కుమారి, డి ఈ లు ఏఈలు పాల్గొన్నారు



# బండారి గంగాధర్ సంతోష పెళ్లిరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు.

శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి అభిషేకం.
శివంపేట ప్రజా గొంతుక న్యూస్ జనవరి 5 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామానికి చెందిన మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బీసీ ముద్దుబిడ్డ ప్రముఖ సంఘ సేవకులు,జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత, బండారి సంతోష గంగాధర్ పెళ్లిరోజు ఆదివారం సందర్భంగా బస్వాపూర్ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారికి పంచామృత అభిషేకం పూలు పండ్లతోని పుష్పార్చన చేయడం జరిగింది స్వామివారికి మొక్కులు మొక్కుకోవడం జరిగింది.

# రోడ్డు భద్రత వారోత్సవాలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 5:




మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించారు. శివంపేట మండల ఎస్ఐ మధుకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది ఆధ్వర్యంలో శివంపేటలో బస్టాండ్లో ఆటో డ్రైవర్లతో రోడ్డు భద్రతపై, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని నియమా నిబంధనలు పాటించాలని అతిక్రమించరాదని ఆటో డ్రైవర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# మీకోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో ఆదివార అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం - చర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం162 వ వారం కార్యక్రమంలో భాగంగా. సిద్ధాంతి గుత్తుల శ్రీను జన్మదినోత్సవం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు పంపిన వితరణతో చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 300 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది. మీకోసం మేమున్నాం సంస్థ ద్వారా గత 162 వారాలుగా ఈ వారాంతపు అన్నదానాలు నిర్వహిస్తున్నామని,అదే విధంగా పేదవారి కష్టాలను తీర్చే విధంగా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టామని, ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమ వంతు సహకరించాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కోరారు.ఈ కార్యక్రమంలో అన్నదాత గుత్తుల శ్రీనివాసరావు, పరిటాల రమణ మాష్టారు,ముమ్మనేని అరవింద్,గొట్టిపాటి శ్రీనివాసరావు,దొడ్డి రమణారావు, ఉమ్మలేటి మల్లికార్జునరావు,పాశికంటి సంతోష్ పద్మ, దొడ్డి సూరిబాబు,గురిజాల పట్టాభి రాము,కొణిదెల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరవ రోజు పరశురాముడిగా

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన పర్ణశాల లో గత ఐదు రోజులుగా కొనసాగుతున్న వైకుంఠ ఏకాదశి మహెూత్సవాల్లో భాగంగా ఆరవ రోజు, ఆదివారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారు పరశురాం అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా రాయప్రోలు. సుబ్రహ్మణ్యం, నాగభూషణం శర్మ వారిచే హరికథా కాలక్షేపం, భద్రాచలం శ్రీ రామ నాట్యాలయం గురువు భాగ్యశ్రీ సాయి వారి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆదివారం సెలవు దినం కావడంతో ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు కట్టె పొంగలి ప్రసాద వితరణ చేశారు. అనంతరం వేదమంత్రోచ్చరణల నడుమ, శ్రీమతి సంపూర్ణ కోలాట బృందం భజనలతో, మంగళ వాయిద్యములతో స్వామి వారి తిరువీధి సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాలలో ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్ కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు నరసింహాచార్యులు, నలదీగల నరసింహాచార్యులు, వెంకటాచార్యులు, భారద్వాజచార్యులు, శివ, రాము తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# వనవాసీ విద్యార్థులకు సైకిల్స్ వితరణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం అందివచ్చిన అవకాశాలను సద్వినియోగపరుచుకొని ఉన్నత స్దితికి చేరుకోవాలని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ది నిలయ గౌరవ సలహాదారు, విశ్రాంత ప్రదానోపాద్యాయులు బివిఎస్ఎల్ నరసింహారావు అన్నారు. చర్లకు చెందిన, ప్రస్తుతం హైదరాబాదులో స్దిరపడిన చిప్పా శ్రీనివాస్ – సత్యవాణి దంపతుల కుమారులు మణిదీప్, తేజ్ దీప్ ల జన్మదినం సందర్భంగా వనవాసీ విద్యార్దుల సౌకర్యం రూ.13 వేల విలువచేసే రెండు హెూరో సైకిల్లను అందచేసారు. ఆదివారం వనవాసీ నిలయంలో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్ సోదరుడు చిప్పా నరసింహమూర్తి వీటిని వనవాసీ ప్రచండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు కు అందచేసారు. కార్యక్రమం కు ముఖ్య అతిదిగా హాజరయిన నర్సింహారావు విద్యార్దులను ఉద్దేసించి ప్రసంగించారు. విద్యార్దులు దాతలు అందచేస్తున్న అవకాశాలను సద్వినియోగపరుచుకోవాలన్నారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత స్దితికి చేరుకోవాలన్నారు. విద్యార్దులు పడుతున్న అవస్దలను చూసి సైకిల్లను అందచేసిన శ్రీనివాస్ – సత్యవాణి దంపతులను అబినందించారు. గతంలో సైతం వీరు నిలయ విద్యార్దులకు పరుపులను అందచేసారని గుర్తుచేసారు. సేవా భావంతో పేద గిరిజన విద్యార్దులకు ఇటువంటి వితరణలను అందచేస్తూ దాతలు మానవత్వం వాడుకోవడం అబినందనీయమన్నారు. కార్యక్రమంలో వనవాసీ నిలయ కమిటీ ఉపాధ్యక్షులు జవ్వాది మురళీకృష్ణ,కోశాదికారి వేములపల్లి ప్రవీణ్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, విద్యార్దులు పాల్గొన్నారు.

# పరశురామ అవతారంలో పర్ణశాల రామయ్య

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్ణశాల దేవస్థానంలో ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. ఒకవైపు ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు జరుగుతుండడంతో దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుంది. మధ్యాహ్నం ఉత్సవాల్లో ఆదివారం పర్ణశాల సీతారామచంద్ర స్వామి వారు పరశురామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ నేపథ్యంలో ఉదయాన్నే సుప్రభాతం పలికి తరువాత నామార్చన చేసిన అర్చకులు అనంతరం ఉత్సవమూర్తులను పరశురామవతారంలో పరశు రామావతారంలో ముస్తాబైన అలంకరించారు. పర్ణశాల రామచంద్ర మహాప్రభుని ఆలయ ఆవరణంలో ఆసీనులు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో పరశురామవాతరంలో ఉన్న రామయ్యను దర్శించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా సుబ్రహ్మణ్యం, నాగభూషణ శర్మ వారిచే హరికథ కాలక్షేపం, పరశురామవతార విశిష్టతను వివరించారు. ధర్మాన్ని రక్షించేందుకు జమదాగ్ని మహర్షి కుమారుడిగా పరశురాముడి రూపంలో విష్ణుమూర్తి జన్మించినట్లు వివరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భద్రాచలం పట్టణానికి చెందిన భవ్య శ్రీ శిష్య బృందం చేసిన కూచిపూడి నృత్యాలు భక్తులను అలరించాయి. అనంతరం కోలాటం, భజనల మధ్య వేదమంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ తిరువీధి సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్ కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు నరసింహాచార్యులు,నలదీగల నరసింహాచార్యులు,వెంకటాచార్యులు,భారద్వాజాచార్యులు, శివ, రాము తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ లో సత్తా చాటిన జిల్లా క్రీడాకారులు

మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో నాగర్ కర్నూల్ జిల్లా క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ తెలిపారు. 30 సంవత్సరాల నుండి 90 సంవత్సరాల పైబడిన విభాగాలలో 20 మంది క్రీడాకారులు పాల్గొని 8 పతకాలు సాధించారని అన్నారు. గెలుపొందిన క్రీడాకారుల వివరాలు30 సంవత్సరాల విభాగం లో శివ కుమార్ 5 కిలోమీటర్ల నడకలో బంగారు పతకం, హ్యామర్ త్రో లో రజత పతకం,35 సంవత్సరాల విభాగం లో రాందాస్ 5కిలోమీటర్ల నడక లో రజత పతకం,10 కిలోమీటర్ల పరుగు పందెంలో రజత పతకం,బాలరాజు 5 కిలోమీటర్ల నడకలో కాంస్య పతకం,40 సంవత్సరాల పైబడిన విభాగం లో లక్ష్మణ్ ట్రిపుల్ జంప్ లో రజత పతకం,ఆంజనేయులు జావెలిన్ త్రో లో కాంస్య పతకం,45 సంవత్సరాల పైబడిన విభాగంలో అంబోజు అనీల్ కుమార్ 800 పరుగు పందెంలో బంగారు పతకం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో పతకాలు సాధించిన క్రీడాకారులను మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వడ్ల కమలాకర్, జాయింట్ సెక్రెటరీలు పరశురాముడు,సుభాషిణి, రాజన్ గౌడ్,కోశాధికారి బిక్షపతి, లీగల్ అడ్వైసర్ కర్నాటి శ్రీనివాసులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హమాలలా. కూలీ పెంచుమంటే అరెస్ట్ ల.

ఇదేం న్యాయం ఏఐటీయూసీ నాయకుల డిమాండ్. ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 05/01/25.




కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై అమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించమంటే జిల్లాలో కామారెడ్డి ఎస్ ఎస్ నగర్ ఎల్లారెడ్డి బాన్సువాడ పిట్లం బిచ్కుంద కార్మికులను పెరిగిన రేట్లను అడుగుతే అరెస్టు చేసిన జిల్లా పాలక యంత్రాంగం పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వం.. ఈ అరెస్టుతో సివిల్ సప్లై హమాలీల ఉద్యమాన్ని ఆపలేరు అని ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ప్రముఖ న్యాయవాది వి ఎల్ నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై హమాలీలు గత ఐదు రోజులుగా ఎగుమతి దిగుమతి రేట్లు ఇవ్వాలని ఏరియాస్ ఇవ్వాలని జిల్లాలో సొంత గోధుమ నిర్మించాలని ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సివిల్ సప్లై హమాలీల మూడు సంవత్సరాలుగా పెరుగుతున్న ధరలు కనుగొనంగా గతంలో ఒప్పందం అయినా 29 రూపాయలను మరియు సివిల్ సప్లై హమాలీలకు జీవో ఇవ్వాలని ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షల రూపాయలు ఇవ్వాలని 55 60 సంవత్సరాలు నిండిన కార్మికులు కనీస పెన్షన్ ఇవ్వాలని డిమాండ్లతో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో మరియు సివిల్ సప్లై హైదరాబాద్ కమిషనర్ చౌహన్ చర్చలు జరపడం జరిగింది. అయినా ప్రభుత్వం పట్టించుకోకుండా పోలీస్ యంత్రాంగాన్ని పెట్టి కార్మికులను ఏఐటీయూసీ జిల్లా నాయకులను అరెస్టు చేయడం ఏవైనా చర్యని ఆయన అన్నారు శాంతియుతంగా కామారెడ్డి ఆడియో ఆఫీస్ ముందు ఆందోళన చేస్తున్న కార్మికులను రెచ్చగొట్టి గోదాములు తెరచి బీహార్ మహారాష్ట్ర ఒరిస్సా కార్మికులను తెప్పించి లారీలల్లో లోడ్ చేస్తున్నారని తెలుసుకొని గోదాముల వద్దకు చేరుకున్న సివిల్ సప్లై హమాలీ నాయకులను ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులను కార్యదర్శులు అరెస్టు చేసి బిట్కూర్ పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది ఇప్పటికైనా అరెస్టులతోటి కార్మిక ఉద్యమాన్ని ఆపలేరని రెండు సంవత్సరాలకు ఓసారి ఎగుమతి దిగుమతి రేట్లు పైన చెప్పినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని లేనియెడల రేపు సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు జిల్లాలో ఉన్నటువంటి కార్మికులంతా సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్ సివిల్ సప్లై హమాలి గౌరవాధ్యక్షులు ఎల్ దశరథ్ సివిల్ సప్లై హమాలీ నాయకులు బీరయ్య బాజీ కృష్ణ సంపత్ శ్రీనివాస్ భీమయ్య గంగరాజు మహేష్ ప్రవీణ్ ఎల్లేశం సాయిలు రాజశేఖర్ ప్రసాదు బాలమల్లు పద్మ అరెస్టు చేసి బిక్నూరు పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు పాత్ర ఎంతో ముఖ్యమైనది మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు జి, జగదీశ్ రెడ్డి తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా 2025 సావిత్రిబాయి పూలే అవార్డుల ప్రధానోత్సవం ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:







విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో సమాజం లో ఉపాధ్యాయులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సమాజ నిర్మాణం లో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని అన్నారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 104 వ జయంతి ని పురస్కరించుకొని తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు అధ్యక్షతన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన సావిత్రిభాయి పూలె అవార్డ్స్ -2025 ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై జిల్లా వ్యాప్తంగా ఎంపికైన ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాళ్లకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే అన్నారు. తొలి మహిళా ఉధ్యాయురాలిగా ఆమె జీవితం అందరి ఆదర్శ ప్రాయమని అన్నారు. మహిళల చైతన్యంతోనే సమాజంలో పూర్తిస్తాయి అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మహిళలు అన్నిరంగాలలో రాణించాలని సావిత్రిబాయి ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. మహిళలను విద్యావంతులను చేయాలన్న మహాత్మా జ్యోతిరావ్ పూలే గొప్ప ఆలోచనతో ముందుగా తన సతీమణి నే చదివించి నేను ఇబ్బందులు అయినా వాటిని అధిగమించి ఉపాధ్యాయురాలిని చేశాడని, అయన మార్గంలోనే సావిత్రి బాయి పూలే ఎంతోమంది మహిళలను చైతన్య వంతుల్ని చేసిందని కొనియాడారు. ఇంటిని చక్కదిద్దినట్టే సమాజాన్ని చక్కదిద్దడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, అటువంటి మహిళా ఉపాధ్యాయురాళ్లను సత్కరించుకోవడం గొప్ప విషయమని తెలిపారు. మహిళా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టిన మోడల్ స్కూల్ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వచ్చే ఏడాది ఇటువంటి కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వంచుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చల్లమల్ల నర్సింహ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు దామెర శ్రీనివాస్, రాధాకృష్ణ, వేణుగోపాల్ రెడ్డి, సౌజన్య, పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగాఎన్నికైన లక్కమారికాపు కుల సంఘం కమిటీ

ప్రజాగొంతుక ప్రతినిధి//కాల్వ శ్రీరాంపూర్



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయతీలో గల ఉషన్నపల్లి లక్కమారి కాపు కులం సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు మాజీ సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి ఆధ్వర్యంలో కుల సంఘం సభ్యులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నూతన అధ్యక్షులు ముస్కు మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు అనుముల రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా అనుముల చంద్రయ్య, సహాయ కార్యదర్శిగా ఆవుల రామన్న, కోశాధికారిగా ముస్కు రామన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా ముస్కు (డిగ్రీ) తిరుపతి, ముస్కు అంజయ్య, ముస్కు కొండయ్య, అనుముల (ట్రాక్టర్) రాజిరెడ్డి వ్యవహరించారు ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన లక్కమారికాపు కుల సంఘం అధ్యక్షులు ముస్కు మల్లారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో గ్రామంలోని లక్కమారి కాపు కుల బాంధవులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అలాగే లక్కమారి కాపు జిల్లా రాష్ట్ర స్థాయి సమావేశాలలో పాల్గొని కుల అభివృద్ధికి తోడ్పడతానని తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు గ్రామంలోని కాపు సంఘం సమస్యలు సంగం దృష్టికి తీసుకువచ్చినచో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు ఈ సమావేశంలో లక్కమారి కాపు కుల సంఘం ప్రజలు పాల్గొన్నారు.

# వికాస్ తరంగణి సేవాసంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు చీరల పంపిణీ

పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ
ప్రజా గొంతుక జనవరి 5 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి







ములకలపల్లి మండల పరిధిలో మొగరాలగుప్ప గ్రామం లో వికాస్ తరంగిణి స్వేచతసేవసంస్థ ఆధ్వర్యంలో మొగరలగుప్ప గ్రామంలో పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్,నాట్ బుక్ పెన్నులు గ్రామ ప్రజలకు దుపట్లు,చీరలు పంపిణీ చేసిన వికాస్ తరంగిణి సంస్థ డైరెక్టర్ రమాదేవి,మృదుల. మరియు గ్రామ యువకులకు చైతన్య ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు వాలీబాల్ నెట్ లను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని ములకలపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ,ములకలపల్లి మండల ఎస్సై కిన్నెర రాజశేఖర్,చైతన్య ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఈర్ల రామ్మోహన్,మొగరాలగుప్ప పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు స్వరూప భవాని,సీతయ్య గూడెం పంచాయితీ కారం సుధీర్ లగడపాటి రమేష్ వద్దే సతీష్,రమేష్ చేతులు మీదగా పాపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముకామామిడి ఎంపీటీసీ తాటి తులసి,సురభి రాజేష్,గుంట్రు సాయి,సెనగపతి రవి,తమ్మిసెట్టి శ్రీను,ఆనంతుల సత్యనారాయణ,కొప్పుల రాంబాబు,మడకం శ్రీను,కొండ్రు ప్రసాద్,గ్రామ పెద్దలు కోర్సా పాపారావు,కిసరి వెంకటేశ్వర్లు,కిసరి

# గిరిజన ఆదివాసీ శిక్షణ తరగతులు ప్రారంభం....

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ జిల్లా: జనవరి:05




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ విజయ్ విహార్ హోటల్ లో ఆదివారం గిరిజన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల శిక్షణ తరగతులను తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్రవ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్మున్షీ ప్రారంభించారు. నేటి నుంచి వారం రోజుల పాటు జరగనున్న శిక్షణ తరగతుల్లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు జేవీర్ రెడ్డి, బాలు నాయక్, ట్రైకర్ చైర్మన్ బెల్లయ్య నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ నుండి బాల కార్మికుని విముక్తి

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్ ప్రతినిధి: నల్లగొండ జిల్లా : జనవరి :05




బాల కార్మికునితో పెట్రోల్ బంక్ లో పనులు చేయిస్తున్న బంక్ యజమానిపై కేసు నమోదు చేసి ఆన ఘటన వేములపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాల కార్మికుల నిర్మూలనకై ప్రతి ఏడాది జనవరి 1 తారీఖు నుండి 31 వ తారీకు వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ తనిఖీల్లో భాగంగా ఆపరేషన్ స్మైల్ టీంఎస్ఐ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలోని శెట్టిపాలెం గ్రామం నార్కట్ పల్లి- అద్దంకి రహదారిపై ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో బాల కార్మికునితో పనులు చేయిస్తున్నట్లు గుర్తించారు. పెట్రోల్ బంక్ యజమాన్నిపై కేసు నమోదు చేయాలని వేములపల్లి పోలీసులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా వేములపల్లి ఎస్సై డి.వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా బాల కార్మికులతో పనులు చేపిస్తున్నట్లు కనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేయాలని,లేదా స్థానిక పోలీసులకు సమాచారం తెలపాలన్నారు.



# లక్ష్మీ నరసింహ స్వామి కి వెండి పూలమాల బహూకరణ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 5 :

మెదక్ జిల్లా శివంపేట మండలం,సికింద్లపూర్ గ్రామంలోని స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి పవన్ కుమార్ అనే భక్తుడు స్వామివారికి వెండి పుష్పమాల అందజేశారు. ధనుర్మాసం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వెండి పుష్పమాల స్వామివారికి అలంకరించారు. పవన్ కుమార్ కుటుంబ సభ్యులు వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంఐఎం పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎండి అప్రోజ్

ప్రజా గొంతుక పెబ్బేర్

పెబ్బేరు పట్టణ కేంద్రంలోని వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్ లో జనం పేట సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉమర్ గారి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి అప్రోజ్ ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ జనరల్ సెక్రెటరీ అమెర్,పారగాన్ ప్రో బసిద్ గారుఫేరోజ్, మహబూబ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# రంగనాయక స్వామి వారిని దర్శించుకున్న మంచిర్యాల జిల్లా జడ్జ్ అర్పిత.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం నిరుకుల్ల గ్రామంలో ఉన్న శ్రీ మానేటి రంగనాయక స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న మంచిర్యాల జిల్లా జడ్జ్ అర్పిత . జడ్జినిపూర్ణకుంభ హారతితో ఆహ్వానించి ప్రత్యేక పూజల నిర్వహించిన పూజారులు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా జడ్జ్ ఆర్పిత మాట్లాడుతూ, ధనుర్మాసం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన మానేటి శ్రీ రంగనాయక స్వామి దేవాలయం యొక్క చరిత్ర తెలుసుకొని ఈ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకోవడం జరిగిందని అన్నారు. ప్రధాన అర్చకులుగోవర్ధనగిరి మనోహరాచార్యులు, గోవర్ధనగిరి రాజ్ కుమార్ ఆచార్యులు శ్రీ మానేటి రంగనాయక స్వామి వారి విశిష్టతను తెలియజేసి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ,వేద మంత్రాలతో ఆశీర్వాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీ మానేటి రంగనాయక స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు గోవర్ధనగిరి మనోహర్ ఆచార్యులు, గోవర్ధనగిరి రాజకుమార్ ఆచార్యులు, దేవాలయ ఎండోమెంట్ ఆఫీసర్ శంకర్, క్లర్క్ ప్రవీణ్ మంచిర్యాల జిల్లా జడ్జ్ అర్పిత, జిల్లా కోర్టు సూపర్డెంట్ మాధవి లను సన్మానించారు.




# సుల్తానాబాద్ అంబేద్కర్ సంఘం ఏకగ్రీవ ఎన్నిక.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణం లోని అంబేద్కర్ సంఘం ఎన్నికలు ఆదివారం రోజున నిర్వహించగా సంఘ పెద్దలు, యువకులు ఆమోదంతో ఏకగ్రీవంగా సంఘ నాయకులను ఎన్నుకున్నారు. సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు ఆరెపల్లి రాహుల్ ,ఉపాధ్యక్షులు గా న్యాతరి కాలిచరణ్, కల్వల రాజు, ఆరెపల్లి రాకేష్ ,ప్రధాన కార్యదర్శులు గా ఎ .వెంకటేష్, చిలుముల ప్రదీప్ కుమార్, కల్వల సతీష్ .సంయుక్త కార్యదర్శులు .తాంద్ర ప్రశాంత్,ఆరెపల్లి కిషోర్ (చంటి ),మామిడిపల్లి తిరుపతి కోశాధికారులుగా న్యాతరి మోహన్, చిలుముల ప్రణయ్ ప్రచార కార్యదర్శులుగా న్యాతరి ఉదయ్ ,ఆరెపల్లి ప్రశాంత్ (పేడ్ )కార్యవర్గ సభ్యులు .సలిగంటి శివ కుమార్ ,చీటికల పరమేష్ ,కాంపల్లి శ్రీనివాస్,కొంద్ర వినయ్, మచ్చ దిలీప్ లుగా ఎన్నికయ్యారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో పండగ వాతావరణం నెలకొంది

సచివాలయ ఎన్నికల్లో అధ్యక్షులుగా గిరి శ్రీనివాస్ రెడ్డి , జనరల్ సెక్రెటరీగా , ప్రేమ్, విజయం సాదించారు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-

శనివారం జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయ సంఘం ఎన్నికల ఫలితాలు విడుదలయ్యాయి. ప్రెసిడెంట్ గా గిరి శ్రీనివాస్ రెడ్డి,జనరల్ సెక్రటరీగా ప్రేమ్, ట్రెజరర్ గా కైలాసం వైస్ ప్రెసిడెంట్ జనరల్ గా నవీన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ గా (ఉమెన్) ఆయేషా, అడిషనల్ సెక్రటరీగా రాము భూక్య, జాయింట్ సెక్రటరీ గా (పబ్లిసిటీ) రాజేశ్వర్, జాయింట్ సెక్రెటరీ (కల్చరల్) గా యామిని కనకతారా, స్పోర్ట్స్ విభాగం జాయింట్ సెక్రటరీగా వంశీధర్ రెడ్డి మహిళా విభాగం జాయింట్ సెక్రటరీగా నిరాజాక్షి,ఆర్గనైజేషన్ విభాగం నుంచి కె.శ్రీనివాసరెడ్డి,విజయం సాధించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత జరిగిన తొలి సచివాలయ సంఘం ఎన్నికల్లో పైన పేర్కొన్న సభ్యులందరూ గెలుపొందడంతో సచివాలయంలో ఒక్కసారిగా సందడి నెలకుంది.





# మాజీ ముఖ్యమంత్రి కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన....ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ నేతలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ జిల్లా :జనవరి:05

ఎర్రవెల్లి కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో నూతన సంవత్సరం సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఈరోజు మాజీ మంత్రి గుంతకుంట జగదీశ్వర్ రెడ్డితో కలిసి శుభాకాంక్షలు తెలిపిన నల్గొండ జిల్లా శాసనమండలి సభ్యులు ఎంసి కోటిరెడ్డి మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు,బి.ఆర్.యస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రమణి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు రమణి జన్మదిన వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి రమణి సన్నిహితులు స్నేహితులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారిని ఆశీర్వదించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి.


ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

గుర్రంపోడు మండలం శాఖాజిపురం గ్రామానికి చెందిన గిరి సత్తయ్య- జయమ్మ దంపతుల కుమారుడు గిరి సురేష్- సంగీతల కుమార్తె నిహన్వి మొదటి పుట్టినరోజు వేడుక ఆదివారం దర్వేశిపురంరం శ్రీ రేణుకా ఎల్లమ్మ సన్నిధిలోని దేవి ఫంక్షన్ హాల్ నందు జరిగినది. ఈ మహోత్సవానికి గుర్రంపోడు మండలం పాశంవారి గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి హాజరై చిన్నారి నిహన్వి ని ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరి సతీష్,మాజీ ఉప సర్పంచ్ ముక్కామల సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సొసైటీలో భవనం కూల్చివేసిన హైడ్రా అధికారులు

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 05 (ప్రజాగొంతుక):

అక్రమ నిర్మాణాలపై హైడ్రా దూకుడు కొనసాగుతున్నది. నగరంలోని మాదాపూర్‌లో ఆక్రమణలను కూల్చివేసింది. అయ్యప్ప సొసైటీలో 100 ఫీట్ రోడ్డులో ప్రధాన రహదారికి ఆనుకొని అక్రమంగా నిర్మించిన 5 అంతస్తుల భవనాన్ని బుల్డోజర్ల సాయంతో హైడ్రా సిబ్బంది కూల్చివేస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు, హైడ్రా డీఆర్ఎఫ్ బృందాలు భారీగా మోహరించారు. అక్రమ నిర్మాణమని తేల్చిన జీహెచ్ఎంసీ.. భవన యజమానులకు గతేడాది నోటీసులు ఇచ్చింది. ఇప్పటికే హైకోర్టు కూడా దానిని అక్రమ నిర్మాణమని నిర్ధారించింది. ఈ నేపథ్యంలో శనివారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ భవనాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో ఆదివారం కూల్చివేత చేపట్టారు. భవనం మెయిన్ రోడ్డు పక్కనే ఉండటంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.



# మహిళల చిన్నారుల భద్రత ప్రభుత్వాల బాధ్యత -ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి

ప్రజా గొంతుక ప్రతినిధి:షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా: జనవరి:05



మహిళల చిన్నారుల భద్రత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని వీరనారి ఐలమ్మ ట్రస్ట్ కన్వీనర్ మేకల వరుణ ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి తెలిపారు. ఈరోజు నల్లగొండలోని బాల భవనంలోవీరనారి ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో సెమినార్ జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల హక్కుల సాధనకై బాలల రక్షణ కై పోరాడతామన్నారు. మహిళలు బాలల పౌష్టిక ఆహారం అందకపోవడం వలన దేశంలో రక్తహీనతకు గురవుతున్నారని తెలిపారు. పౌష్టికాహారం అందించుటకు ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని అన్నారు.దేశంలో నానాటికి చిన్నారులపై మహిళలపై దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఆడపిల్లల నిష్పత్తి రోజురోజుకు తగ్గిపోతుందని తెలిపారు. దీనివలన అనేక దుష్ప్రభావాలు సమాజం పై పడుతుందని తెలిపారు. చదువుకున్న మహిళలకు ఉపాధి కల్పించాలని తెలిపారు.నేడు మద్యం మత్తు పదార్థాల వలన యువత పెడదారి పడుతుందని తెలిపారు.మద్యం వల్లనే అనేక అఘాయిత్యాలు జరుగుతున్నాయని అన్నారు.సోషల్ మీడియా ప్రభావం విచ్చలవిడిగా వస్తున్న దృశ్యాలు సీరియల్స్ అశ్లీల సినిమాలతో అనేక ప్రభావాలు మహిళలపై పడి వారికి రక్షణ కరువైందని తెలియజేశారు వీటిని ప్రభుత్వాలే నియంత్రించాలని కోరారు.ముఖ్యంగా నేడు మహిళలకు జరుగుతున్న అన్యాయాలు అక్రమాలు దాడులపై సమగ్రంగా చర్చలు జరగవలసిన అవసరం ఉందని తెలిపారు. తల్లితండ్రులు పిల్లల భవిష్యత్తు పైన క్రమశిక్షణ పైన మంచి మార్గం నడవడిక పైన బాధ్యత తీసుకోవాలని తెలిపారు.నేటి బాలలే రేపటి పౌరులని వారి బంగారు భవిష్యత్తుకు ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు మంజుల, తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల తిరుపతి దేవస్థాన సంకీర్తనలో పాల్గొన్న శ్రీరామదాసు భజన మండలి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జనవరి 05

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం శ్రీరామదాసు భజన మండలి జిల్లా అధ్యక్షుడు మాందాడ రాజు ఆధ్వర్యంలో ప్రగతిసింగారం గ్రామానికి చెందిన శ్రీరామదాసు మహిళ భజన మండలి తిరుమల తిరుపతి దేవస్థానంలో అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు మాందాడి రాజు తెలిపారు ఈ కార్యక్రమంలోరామదాసు భజన మండలి ప్రగతి సింగారం భజన బృందానికి గురువు సంతోష్ బాబు గారు, భజన సభ్యులు సృజన, సంధ్య, పద్మ, అరుణ దేవి, సుమతి, సుకన్య, రాజశ్రీ, అనురాధ, స్పందన సాయి రవళి, స్నేహ, వేణుగోపాల్, చంద్ర కుమార్, లక్ష్మణ్ సదానందం, రాజు, భజన మండలి సభ్యురాలు, సభ్యులు అందరూ కలిసి తిరుమలలో అఖండ హరినామ సంకీర్తన భజన, భక్తి గీతాలతో శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత భజన కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన ఎస్సీ విభాగం కార్యాలయం ప్రారంభం

ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం%ఢ

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం,రంగారెడ్డి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పంది పెంటయ్య,హాజరు: షాద్ నగర్ నియోజకవర్గ నాయకులు ఎర్రోళ్ల జగన్, నాగిని సాయిలు, శీను,హైదరాబాద్‌లో రంగారెడ్డి జిల్లా ఎస్సీ విభాగం నూతన కార్యాలయం ప్రత్యేక కార్యక్రమంతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రీతం, మాట్లాడుతూ, కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీ బలమని, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముందుంటుందని తెలిపారు.రంగారెడ్డి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు పంది పెంటయ్య షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు ఎర్రోళ్ల జగన్, నాగిని సాయిలు, శీనుఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం కార్యకర్తలు, పార్టీ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యాలయం అభివృద్ధికి దోహదపడుతూ ఎస్సీ వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# తెలంగాణ రాష్ట్ర కనీస వేతన బోర్డు డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేయనున్న చంద్రప్రకాష్

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట జనవరి 05



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతన బోర్డు డైరెక్టర్ (మినిమం వెజెస్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్ ) గా సికింద్రాబాద్ లోని ఆర్టీసీ క్రాస్ రోడ్ కార్మిక భవన్ లో సోమవారం మినిమం వేజెస్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ పాల్గొని చంద్ర ప్రకాష్ చే ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. గతంలో చంద్ర ప్రకాష్ 1982లో కాంగ్రెస్ పార్టీలో చేరి, అహర్నిశలు పార్టీ కోసం శ్రమిస్తూ అంచలంచెలుగా ఎదిగారు. 1992 లో పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్గా, 1995 లో శాయంపేట గ్రామ సర్పంచిగా, 2001 లో ఎంపీపీగా, శాయంపేట చేనేత సొసైటీ చైర్మన్గా పదవి బాధ్యతలు చేపట్టారు. తన భార్య రమాదేవిని ఎంపీపీగా చేశారు. 2018లో చంద్ర ప్రకాష్ ఎంపీటీసీగా గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్గా ఎంపిక కాబడ్డారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, చైర్మన్ జనక్ ప్రసాద్ లకు బాసాని చంద్రప్రకాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్మికుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి..

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని పెద్దపల్లి జిల్లా యూత్ ఆఫీసర్ రాంబాబు అన్నారు. సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నెహ్రూ యువ కేంద్రం, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన 150 మంది క్రీడాకారులను పరిచయం చేసుకొని వాలీబాల్,కబడ్డీ, అథ్లెటిక్స్, షటిల్ బ్యాట్మెంటన్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు మార్గంలో నడవకుండా సన్మార్గం లో నడవడానికి క్రీడలు దోహదపడతాయని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీర దారుఢ్యనికి దోహదపడతాయని అన్నారు. క్రీడాకారులు గెలుపోవటములను సమానంగా తీసుకోవాలని అన్నారు. వాలీబాల్ విజేతగా సుల్తానాబాద్ జట్టు, ద్వితీయ బహుమతిగా సుల్తాన్పూర్ జట్టు గెలుచుకున్నారు.కబడ్డీ పోటీలలో పోత్కపల్లి జట్టు ప్రథమ బహుమతి గెలుచుకోగా సుల్తానాబాద్ జట్టు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. షటిల్ బ్యాడ్మింటన్, రన్నింగ్,షాట్ పుట్ విజేతగా నిలిచిన జట్లకు రూ 4 వేల విలువగల స్పోర్ట్స్ కిట్, మెడల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ డి ఆంజనేయులు,స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి,సీనియర్ క్రీడాకారుడు జిలాని,సత్యం సతీష్,నెహ్రూ యువ కేంద్రం సభ్యులు మహేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మల కొలువు

ప్రజా గొంతుక న్యూస్ జనవరి 5/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.ఓ.ఎ క్లబ్ రుద్రంపూర్ నందు లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో 2025 జనవరి 04. శనివారం బొమ్మల కొలువును కొత్తగూడెం ఏరియా సేవ అధ్యక్షురాలు జి. మధురవాణి షాలేం రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి. హరిణి సత్యనారాయణ రావు , మరియు జి. సునీత వేంకటేశ్వర రెడ్డి , శ్రీమతి ఎన్. కల్యాణి శ్రీనివాస్ పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం లేడీస్ క్లబ్ సభ్యులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అందరినీ అలరించారు. ఈ బొమ్మల కొలువును కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు సందర్శించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ%ౌ% సింగరేణిలో అన్ని మతాలవారు హిందూ, ముస్లిం, క్రిష్టియన్లు సామరస్యంతో అన్నదమ్ములలా కలిసి మెలసి ఒకే కుటుంబం ఒకే లక్ష్యం, భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని తెలిపేందుకు ఈ యొక్క బొమ్మల కొలువు కార్యక్రమము నిర్వహించుకోవటం సంతోషకరంగా ఉందని తెలియజేసారు.కొత్తగూడెం ఏరియా లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు జి. మధురవాణి షాలేం రాజు మాట్లాడుతూ వారి క్లబ్ టీం సభ్యులు ఎంతో అద్భుతంగా మరియు అందంగా ఈ బొమ్మల కొలువును తీర్చి దిద్దారని ప్రసంశించారు. అలాగే ఈ బొమ్మల కొలువులు కార్యక్రమంలో బొమ్మలను ఇలా అమర్చడం ద్వారా మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు తెలియజేయుటకు, మన కట్టడలను, వివరించుటకు వాటిని పాటించుటకు ఈ బొమ్మల కొలువు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వారికి జ్ఞాపికలు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో సుమతి రాంచందర్, రామ కృష్ణయ్య శ్రీమతి జి. పద్మజా కోటిరెడ్డి, ఉష ప్రహ్లాద్, విజయ సోమశేఖర్, కొత్తగూడెం లేడీస్ క్లబ్ సెక్రెటరీ సునీత మురళి, లేడీస్ క్లబ్ సభ్యులు ధనలక్ష్మి శ్రీనివాస్, హేమలత మురళి, లత ఉపేందర్, శ్రీపతి అనుపమ కిషోర్ బాబు, హేమలత మురళి మరియు ఇతర కొత్తగూడెం ఏరియా లేడీస్ క్లబ్ సభ్యులు, సత్తుపల్లి లేడీస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు....

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 05 (ప్రజాగొంతుక):



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలోని 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. గచ్చిబౌలి డిశేరిలింగంపల్లి డివిజన్ పరిధి ఆరంభ టౌన్షిప్, మియాపూర్ న్యూ కాలనీలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ " పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని అన్నారు. " ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము" అని అన్నారు. ఈ ముగ్గుల పోటీలలో 50 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు. విజయలక్ష్మి, సత్యవాణి, సుసీల, త్రివేణి, మమతా,సత్య, కనకదుర్గ, నాగలక్ష్మి , అనూషా, శర్మిష్ఠ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గొంతుక: దిల్సుకనగర్




లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, లయన్స్ ప్యారడైజ్ స్టార్స్, పిచ్ క్లబ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లయన్స్ భవన్లో వివిధ రంగాల్లో రాణిస్తున్న సంస్థలకు పురస్కారాలు ప్రదానం చేశారు. క్లబ్ ప్రెసిడెంట్ నారాయణ స్వామి మాట్లాడుతూ యువతను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. అత్యుత్తమ కంప్యూటర్ శిక్షణ సంస్థ పురస్కారం మారుతి టెక్నాలజీస్ ఎండీ మారుతి గుప్తా అందుకున్నారు. శివ, సుమన్, ఆత్రేయ, సతీష్, వంశీ, సంతోష్, సారిక, కిరణ్, జయ్ పాల్ రెడ్డి పురస్కారాలు అందుకున్న వారిలో ఉన్నారు.

# మియాపూర్ లో ఓ వ్యక్తి దారుణ హత్య



శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 05 (ప్రజాగొంతుక): మియాపూర్ లో గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మియాపూర్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ లోని హఫీజ్ పెట్ లో ఈ ఘటన చోటుచేసుకుంది శనివారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి.హఫీజ్ పేట్ రైల్వే స్టేషన్ లో శనివారం అర్ధ రాత్రి వ్యక్తి పై సిమెంట్ ఇటుకలతో తల పై మొది హత్య చేసినట్లు తెలిపారు పోలీసులు.స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.హత్య కు గురైన వ్యక్తి వయసు సుమారుగా 30-35 సంవత్సరాలు ఉంటాయన్న తెలిపారు పోలీసులు.క్లూస్ టీం తో వివరాలు సేకరించి నిందితుల కోసం గాలిస్తున్నారు పోలీసులు. హత్యకు గల కారణాలు వంటి ఇతర వివరాలు తెలియాల్సి ఉంది.



# కోడి పందాల స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి

ప్రజా గొంతుక జనవరి 5 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండల పరిధిలో కోడి పందాల స్థావరంపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు స్థానిక ఎస్సై రాజశేఖర్,టాస్క్ ఫోర్స్ ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రింగిరెడ్డిపల్లి అడవి ఏరియా లో కోడి పందాలు నిర్వహిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేయడం జరిగింది.ఈ దాడిలో కోడిపందాలు నిర్వహిస్తున్న వారి దగ్గర నుండి పదిహేను వేల నగదు తొమ్మిది మంది వ్యక్తులను తొమ్మిది ద్విచక్ర వాహనాలను, తొమ్మిది కోళ్లను ఏడు సెల్ ఫోన్లు సీజ్ చేసి స్థానిక పోలీస్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.

# హైదరాబాద్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ లో శంషాబాద్ రాక్ షోటో కరాటే మాస్టర్ మల్లేష్ శిష్యుల విజయోత్సవం

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

హైదరాబాద్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో మాస్టర్ కనకరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో శంషాబాద్కు చెందిన రాక్ షోటో కరాటే మాస్టర్ మల్లేష్ శిష్యులు అత్యుత్తమ ప్రదర్శనతో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్‌ను కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ కనకరాజు మాట్లాడుతూ,"కరాటే అనేది కేవలం యుద్ధ కళ మాత్రమే కాదు, గౌరవం, శాంతి, క్రమశిక్షణ, ఆత్మరక్షణకు సంబంధించిన విద్య. కరాటే కటా (కదలికలు) ద్వారా మనస్సు శరీరాన్ని కేంద్రీకరించడం ప్రధాన లక్ష్యం. ఈ కళ ప్రాచీన ఒకినావన్ సంప్రదాయానికి దగ్గరగా ఉంది. 'కరాటే' అనే పదం ఆత్మరక్షణతో పాటు మనుషుల మధ్య గౌరవాన్ని కల్పించడానికీ ఉపయోగపడుతుంది" అని పేర్కొన్నారు.మాస్టర్ మల్లేష్ శిష్యుల విజయాన్ని అభినందిస్తూ,"వారిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తాను" అని తెలిపారు. పోటీల్లో శంషాబాద్ ప్రతినిధులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి, వారి పట్టుదలతో గెలుపును సాధించారు.ఈ విజయం శంషాబాద్ ప్రాంతం యువతకు కరాటే అభ్యాసంలో నూతన శక్తిని అందిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.




# ప్రజా గొంతుక క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన గోపాల్ రెడ్డి ప్రజా గొంతుకు న్యూస్ గుర్రంపోడు

ప్రజా గొంతుక న్యూస్ ఛానల్ క్యాలెండర్



ను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు వెలిక తీయడంతోపాటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చీర తీయడంలో ప్రజా గొంతుక ముందు ఉంటుందన్నారు

# జర్నలిస్ట్ సమస్యలపై పోరాడే అతిపెద్ద యూనియన్ టియూ డబ్ల్యూజే( ఐజేయూ ) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్

ప్రజా గొంతుక పెబ్బేరు



పెబ్బేరు పట్టణంలో జనవరి 5న జాతీయ రాష్ట్రస్థాయిలో జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడే యూనియన్ ఐజేయూకు అనుబంధంగా ఉన్న టీయూడబ్ల్యూజే అని సంఘ%శీ% రాష్ట్ర కార్యదర్శి, గుండ్రటి మధు గౌడ్ అన్నారు. ఆదివారం పెబ్బేరు పట్టణంలో నిర్వహించిన పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఉమ్మడి మండల విలేకరులు వారి సమస్యలను రాష్ట్ర, జిల్లా నాయకులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మధు గౌడ్ మాట్లాడుతూ తాను పూర్వ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పుడే ప్రైవేటు స్కూల్లో చదివే పిల్లల ఉచిత విద్య విషయంలో అప్పటి డి ఈ ఓ సుశాంధ్ర రావుతో మాట్లాడి ప్రాసి డింగ్స్ ఇప్పించానని చెప్పారు. అలాగే పత్రికేయులకు అక్రిడిట్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులకు ఇక పండగే.తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





సరిగ్గా సంక్రాంతి వస్తున్న సమయంలో తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఒక శుభవార్త చెప్పింది. ఈ వార్త కోసం ప్రజలు సంవత్సరం నుంచి ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు ప్రభుత్వం ముందుకొచ్చింది. అసలైన సంక్రాంతి ఇప్పుడు పేదలకు కనిపించనుంది. పూర్తి వివరాలుతెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఒక శుభవార్త చెప్పింది. వారికి ఇస్తానని చెప్పిన సన్నబియ్యాన్ని త్వరలోనే ఇవ్వబోతున్నట్లు తెలిపింది. అదికూడా అధికారికంగా చెప్పింది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అకౌంట్‌లో ఈ కీలక ట్వీట్ చేసింది. రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతీ వ్యక్తికీ నెలకు 6 కేజీల సన్నబియ్యం ఇస్తామని తెలిపింది.నిజానికి ఇది తెలంగాణ ప్రభుత్వానికి భారమే. ఎందుకంటే.. ప్రస్తుతం కేంద్రం ప్రతీ వ్యక్తికీ నెలకు 6 కేజీల బియ్యం ఇస్తోంది. ఐతే.. అవి లావుగా ఉంటున్న దొడ్డు బియ్యం. ఈ బియ్యాన్ని ప్రజలు తినలేకపోతున్నారు. వాటిని దోసెల పిండిలో వాడుకుంటున్నారు. అన్నం కోసం ఖరీదైన సన్న బియ్యం కొనాల్సి వస్తోంది. ఇది గుర్తించిన కాంగ్రెస్ పార్టీ.. పేదలకు సన్నబియ్యం ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. ఇప్పుడు దాన్ని నిలబెట్టుకోబోతోంది. దొడ్డు బియ్యం బదులుగా ఇస్తోంది కాబట్టి.. ఇదంతా రాష్ట్ర ప్రభుత్వానికి భారమే.కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పడంతో.. రైతుల్లో ఎక్కువ మంది సన్న బియ్యమే పండించారు. దాంతో.. తెలంగాణలో సన్నబియ్యం దిగుబడి బాగా వచ్చింది. గత నెల్లో రైతులు ఆ బియ్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మారు.

# బండారి సంతోష గంగాధర్ దంపతులను సన్మానించిన నవీన్ గుప్త.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్, జనవరి 5 :

మెదక్ జిల్లా. శివంపేట మండల పిల్లుట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు జాతీయ సేవ రత్న అవార్డు గ్రహీత బీసీ నాయకులు బండారి సంతోష గంగాధర్ 20వ వివాహ వార్షికోత్సవం సందరరేగా శాలువాతో సత్కరించిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా.ఈ కార్యక్రమంలో వారాల గణేష్,వంజరి గౌరీ శంకర్,ఈ సారపు శ్రీనివాస్ గౌడ్,రాజా గౌడ్, సోను బాయ్, నర్సింలు గౌడ్, సరిగారి హరిక ృష?, సీనియర్ జర్నలిస్ట్ గారి మల్లేష్, షేక్ అలీ పి ఎన్ జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.





# ఏబిఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లో ముగ్గుల పోటీలు

ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరు

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

షాద్‌నగర్ పట్టణంలోని బుగ్గరెడ్డి గార్డెన్స్‌లో ఏబిఎన్ ఆంధ్రజ్యోతి నిర్వహించిన సంక్రాంతి వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముగ్గుల పోటీలు మహిళలు విద్యార్థినులు వేసిన ముగ్గులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించి, వారి ప్రతిభను ప్రశంసించారు. ఈ పోటీల్లో 150 మందికి పైగా పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలు ముగ్గురు విజేతలను ఎంపిక చేసి వారికి నగదు బహుమతులు,మెమెంటోలు అందజేశారు. ప్రతి పాల్గొనేవారికి ప్రత్యేక బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది.20 ఏళ్లుగా ఏబిఎన్ ఆంధ్రజ్యోతి నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలు గొప్ప విషయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందించారు. "సంక్రాంతి అంటేనే ముగ్గుల సంప్రదాయం గుర్తుకు వస్తుంది. ఈ పోటీలు మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు తెలిపే చిహ్నంగా నిలుస్తాయి," అని ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్యే యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న వారు మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి,వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం,కేశంపేట మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి,శతాబ్ది టౌన్‌షిప్ అధినేత శ్రీనివాస్ రెడ్డి,బుగ్గరెడ్డి గార్డెన్స్ అధినేత మనోహర్ రెడ్డి,డాక్టర్ అనురాగ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, చెన్నయ్య, బస్వం, బాలరాజు గౌడ్, లింగారెడ్డి, గూడా అశోక్,ఏబిఎన్ ఆంధ్రజ్యోతి సిబ్బందిఈ కార్యక్రమం సంక్రాంతి సంబరాలను మరింత రంగరించి, అందరి ప్రశంసలు అందుకుంది.




# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

సువెన్ పరిసర ప్రజలకు సువెన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

నిరుపేదలు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలని సువెన్ ఫార్మ హెడ్ఎం.రమేష్ బాబు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్లో సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందంచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సువెన్ పరిసర ప్రాంతాల ప్రజలు దూర ప్రాంతాల్లో ఉండే పెద్దసుపత్రులకు వెళ్ళే అవసరం లేకుండా అక్కడి ఆసుపత్రి వైద్యబృందంచే ఈ ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో ప్రతి నెల ఇలాంటి ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ శిభిరంలో గైనకాలజీ, ఆర్థోపెడిక్, కార్డియాలజీతో పాటు జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నీలాబాయి లింగానాయక్, సీఎస్ఆర్ ఇంచార్జి పి.ఎస్.ఎన్.మూర్తి, హెస్ఆర్ హెడ్ వెంకటరమణ, మెయింటెనెన్స్ పి.జె.రైడ్, ఇహెచ్ఎస్ పి.వి.రమణ, ప్రొడక్షన్ ఎం.వి.రమణ, డివీఎస్, అడ్మినిస్ట్రేషన్ సైదులు, విజయచక్రునాయక్, జీవన్, శంకర్ నాయక్, శివరాంనాయక్, లింగానాయక్ తో పాటు సువెన్ హెచ్ఎడిలు, ఉద్యోగులు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ఆయుష్మాన్ భవ హ్యాపీ బర్త్ డే నిహన్ష్

తుప్పర రవీందర్ మనవడిని దీవించిన ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి

కొత్తూరు, జనవరి 5 (ప్రజా గొంతుక)

కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన తుప్పర రవీందర్ మనవడు నిహన్ష్ మొదటి పుట్టినరోజు వేడుకలు ఆదివారం షాద్ నగర్ లోని వి. కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డితో పాటు రాజకీయ ప్రముఖులు పార్టీలకు అతీతంగా హాజరయ్యారు. బర్త్ డే బాయ్ నిహన్ష్‌ను ప్రత్యేకంగా దీవించి ఆశీర్వదించారు.వేడుకల్లో యువసత్తాయుత్ లక్ష్మణ్, దినేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కుటుంబ సభ్యులు మరియు సన్నిహితుల మధ్య ఉత్సాహంగా జరిగింది.నిహన్ష్‌కు అందరూ ఆనందభరిత జీవితాన్ని ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# త్రినతీ టిఆర్ఓటి -2024పరీక్ష బహుమతుల ప్రధానం

ప్రజా గొంతుక న్యూస్/కరీంనగర్




ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినం పురస్కరించుకొని పదవ తరగతి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి కరీంనగర్ , ఆదిలాబాద్ లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు లెవెల్ -1పరీక్షను వారి వారి పాఠశాలలో డిసెంబర్ 2వ తేదీ నుండి 18వ తేదీ వరకు నిర్వహించగా 14,445 మంది పరీక్ష వ్రాయగా,ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిసెంబర్ 22 ,డిసెంబర్ 29న లెవల్-2 పరీక్ష నిర్వహించగా 3389 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు అయ్యారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జనవరి 5వ తేదీ ఆదివారం ట్రినిటీ ప్రైమ్ కాంపస్ లో బహుమతి ప్రదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాథమాటిక్స్ సీనియర్ లెక్చరర్ సిగ్మా శ్రీరాములు , కెమిస్ట్రీ లెక్చరర్ రమేష్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు.. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ట్రినిటీ జూనియర్ కళాశాలో గత పది సంవత్సరాలుగా ఈ ఒలంపియాడ్ పోటీ పరీక్షలు నిర్వహిస్తూ పదవ తరగతి విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీస్తుందని, ఈ పోటీ పరీక్షలు విద్యార్థులకు బాగా ఉపయోగపడతాయని, ఇలాంటి పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులకు సమయపాలన, విషయ పరిజ్ఞానం విశ్లేషణ తెలిసి మరింత ముందుకు వెళ్ళడానికి ఈ అనుభవం ఉపయోగపడుతుందని ఈ కళాశాలలు గత 27 సంవత్సరాలుగా ఇంటర్మీడియట్ తో పాటుగా జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్, నీట్, ఇఎపిసెట్ లలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తూ, వరుస విజయాలు నెలకొల్పుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యజమాన్యం తరపున ప్రతినిధులు మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా తమని తాము అప్డేట్ చేసుకుంటూ విద్యార్థుల స్థాయిని అనుసరించి కళాశాలలో మైక్రో మరియు మాక్రో షెడ్యూల్స్ తో అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో, ప్రతి ఒక్కరి పట్ల వ్యక్తిగత శ్రద్ధ, పర్యవేక్షణతో ఎలాంటి ఒత్తిడీ లేని విద్యను అందిస్తూ పోటీ పరీక్షలు అయినటువంటి ఐఐటి జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ నీట్ మరియు ఇఎపిసెట్ లలో కోచింగ్ ఇస్తున్నాయని అలాగే కెరీర్ పాయింట్ ప్రోగ్రాంతో నార్త ఇండియన్ ఫాకల్టీ తో ఎన్టిఏ, సీబీఎస్ఈ విధానంలో విద్యను అందిస్తూ జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు విద్యార్థులను సర్వసన్నద్ధం చేస్తున్నామని విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఒకరు ఐఏఎస్ కు, ఇద్దరు ఐఇఎస్ కు, ముగ్గురు జూనియర్ డిస్ట్రిక్ట్ సివిల్ జడ్జి, ఒకరు శాస్త్రవేత్త గానూ, ఒకరు ఆలిండియా సిఏ పరీక్షల్లో సెకండ్ ర్యాంక్, ఒకరు ఆలిండియా జేఈఈ మెయిన్స్ సెకండ్ ర్యాంక్ సాధించారని తెలియజేశారు.ఎందరో విద్యార్థులు ఇంజనీర్స్ గా, డాక్టర్స్ గా వివిధ స్తాయి లో ప్రైవేట్, పబ్లిక్ సెక్టార్ లో స్థిరపడ్డారని తెలియజేశారు. కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి, ప్రశంసాపత్రం మెడల్. వెమొంటో అందజేశారు. మొదటి బహుమతిగా పదివేల రూపాయలు, రెండవ బహుమతి 7500 రూపాయలు, మూడో బహుమతి ఐదువేల రూపాయలు, నాలుగో బహుమతి మూడు వేల రూపాయలు, ఐదవ బహుమతి రెండు వేల రూపాయలు మరియు 6 నుండి 10 వరకు పదిహేను వందల రూపాయలు, 11 నుండి 30 వరకూ వెయ్యి రూపాయలు నగదు బహుమతి అందజేశారు.కరీంనగర్ స్థానిక విద్యార్థులకు 80 వేల రూపాయలు స్థానిక విద్యార్థులకు 56 వేల రూపాయలు, మొత్తం కలిసి ఒక లక్షా ముప్పై ఆరు వేల రూపాయలు నగదు బహుమతి అందజేశారు .స్థానికంగా ఉన్నటువంటి విద్యా సంస్థల నుండి సౌర్య తేజ (విశ్వశాంతి) , ఆర్ దరణేశ్వర్ (సిద్ధార్థ స్కూల్), సిహెచ్ రోహన్ (పారమి), సిహెచ్ దీక్షిత్ (అకాడెమిక్ హైట్స్), కే దత్త (సిద్ధార్థ), ఆర్ రోహిత్ (ఇంగ్లీష్ యూనియన్) అర్హాన్ హుస్సేన్(సెయింట్ జార్జ్), కె రిషిక్ (విశ్వశాంతి) బి అశ్విత (స్లేట్) ఎం శ్రీనిధి (విశ్వశాంతి)వి.శ్రీనిస్ మణికంఠ (బోధిసత్వ), స్థానికేతర విద్యాసంస్థల నుండి కె. వైష్ణవి, సుమిత్ రెడ్డి ( ట్రినిటి పెద్దపల్లి),బి మనోహర్ ట్రినిటి మంచిర్యాల్ )వై అశ్విత్ (వివేకవర్ధని హుజురాబాద్) టీ నవదీప్ రెడ్డి (విశ్వ భారతి, జిడికె) డి. మాధురి (ఆల్ ఫోర్స్, మాల్యాల ) డి అక్షయ (ఎం జె పి) జి భాను చరణ్ (కృష్ణవేణి టాలెంట్ స్కూల్) కే తన్వి శ్రీ (ట్రినిటీ) జెభానాజ్ (స్లేట్ చెన్నూరు) ఈ విద్యార్థులు నగదు బహుమతి, ప్రశంసా పత్రం, మెడల్స్ అందుకున్నారు. ఈ పోటీ పరీక్షలు విజయవంతం కావడానికి సహకరించిన మెరిట్ విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల హెడ్మాస్టర్ లు, కరస్పాండెంట్స్, అధ్యాపక బృందం కు కళాశాల ఫౌండర్ ఛైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి , ఛైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, తమ ధన్యవాదములు తెలిపారు. మెరిట్ విద్యార్థిని విద్యార్థులు వారు శుభాకాంక్షలు తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తమ కళాశాల ఫీజు లో 20% నుండి 100% రాయితీ ఇవ్వబడుతుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వినియోగించు కోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం, మెరిట్ విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల హెడ్మాస్టర్ లు, కరస్పాండెన్స్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎన్.హెచ్.ఎం.కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర యూనియన్ క్యాలెండర్ 2025 ఆవిష్కరణ చేసిన ఎన్ హెచ్ ఎం రాష్ట్ర అధ్యక్షులు ఎం.నరసింహ

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ -2025 ఆవిష్కరణలో ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నర్సింహ డిమాండ్ నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) లో గత 25 సంవత్సరాలుగా దాదాపు 17 వేల మంది ఉద్యోగులు వివిధ కేటగిరి లో కాంట్రాక్టు ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నడుస్తున్నటువంటి ఈ స్కీం ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయకుండా ప్రభుత్వాలు గతంలో తీవ్ర అన్యాయాన్ని చేశాయని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ విమర్శించారు. నేడు హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎం.నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యో గుల బేసిక్ వేతనం కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇవ్వవలసి ఉన్నప్పటికీ దానిని గతంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి వేలాదిమంది కాంట్రాక్ట్ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని భవిష్యత్తులో వీరికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ఎన్.హెచ్.ఎం.కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం కాంట్రాక్టు సిబ్బందికి జరిగిన అన్యాయంపై గతంలో అనేక పోరాటాలు నిర్వహించటం ద్వారా వారి సమస్యల పరిష్కారానికి ఒక కమిటీ వేసి సమస్యలను పరిష్కరిస్తామని గతంలో ఉన్నటువంటి అధికారులు తెలియజేశారని ఎన్. హెచ్.ఎం. డైరెక్టర్ వారి సమస్యలపై దృష్టి సారించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారి సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు సంవత్సరం అయినా ప్రభుత్వానికి మరొకసారి మా యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రాలు, సమస్యలతో కూడిన విజ్ఞప్తులు అందజేయనున్నట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్ హెచ్ ఎఫ్ కౌన్సిల్ మీటింగ్లో ఇద్దరినీ కొత్త వాళ్లను ఎన్నుకోవడం జరిగింది. ఒకరు ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బాలసుబ్రహ్మణ్యం, మరొకరు ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గంగారబోయిన జ్యోతి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కవిత ,రాష్ట్ర నాయకులు నరసింహ, సుమన్ , ఉప్పలయ్య, నోముల కవిత తదితరులు పాల్గొన్నారు.



## చెస్ తో ఏకాగ్రత, మేధాశక్తి పెరుగుతుంది

చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గండూరి కృపాకర్ కార్యదర్శి ఎల్, సతీష్ కుమార్చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గండూరి కృపాకర్ జన్మదినం సందర్భంగా అండర్ 11,15 చదరంగం పోటీలుగెలుపొందిన క్రీడాకారులకు షీల్డ్, మెడల్స్ అందజేత

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

చెస్ క్రీడతో ఏకాగ్రత మేధాశక్తి పెరుగుతుందని చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గండూరి కృపాకర్, ప్రధాన కార్యదర్శి ఎల్, సతీష్ కుమార్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఆదివారం చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ జన్మదినం సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 7, 9, 11, 13, 15,చెస్ క్రీడా పోటీలు ఏర్పాటు చేసినట్లు, చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారుల సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు ఈ క్రీడా పోటీల్లో వందమంది పాల్గొన్నారని, ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన 24 మంది విజేతలకు షీల్డ్, మెడల్స్, అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెస్ క్రీడ ను చదువుతోపాటు చిన్నప్పటి నుంచే చెస్ క్రీడ పట్ల చిన్నతనం నుంచి ప్రతి ఒక్కరూ అలవర్చుకోవడం ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. చెస్ క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి దోహదపడుతాయని తెలిపారు. 10 సంవత్సరాలుగా మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి ఆశీస్సులతో చెస్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెస్ క్రీడల్లో పాల్గొన్న బాల, బాలికలకు, వారి తల్లిదండ్రులకు, ఉచిత భోజన వసతి,ఉచిత మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ లింగారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సాయి కుమార్, ట్రెజరర్ ఎన్, వెంకట మురళి, ఈసీ మెంబర్లు జానయ్య, రాజేష్, శాంతి కుమార్, నరసింహారావు, కుక్కడపు భిక్షం, కళ్యాణ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం జిల్లా యువజన విభాగాన్ని ఏర్పాటు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

కాజిపేట మండలం మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్ లో వరంగల్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. వరంగల్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు మాదిరెడ్డి రవీందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రెడ్డి సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి రెడ్డి సంఘం సభ్యులందరితో కలిసి నూతన సంవత్సర డైరీ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదంతో ఈ రోజు నేను ఎం.ఎల్.ఏ. గా గెలుపొందాను. నన్ను ఎం.ఎల్.ఏ. గా గెలిపించిన మీ అందరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.రెడ్డి సంఘం యువజన విభాగం కూడా ఒకటి మరొకటి మహిళా విభాగం ఏర్పాటు చేస్తే బాగుంటుంది.ప్రతి మూడు నెలలకొకసారి కాకుండా నెలకొకసారి మన సంఘం మీటింగ్ ఏర్పాటు చేసి సంఘం అభివృద్ధికి ఏమైనా సలహాలు సూచనలు ఉంటె తెలియ చేయాలి.కొన్ని చోట్ల మన రెడ్డి సంఘం ఉన్నదని కూడా తెలవదు మరియు కొన్ని చోట్ల సభ్యత్వాలు లేవు.కావున కమిటీ సభ్యులు ఈ విషయాన్నీ పరిగానలోనికి తీసుకొని యువజన విభాగాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో కూడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యులు హనుమా రెడ్డి, చాడ సునీల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, వసుంధర, సత్యనారాయణ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సంపత్ రెడ్డి, వరద రెడ్డి, తిరుమల రెడ్డి, సీతారాం రెడ్డి, రాం గోపాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, కన్నా రెడ్డి, వీరా రెడ్డి, సుధీర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నాయిని అమరేందర్ రెడ్డి, నాయిని లక్ష్మా రెడ్డి, పల




## హక్కుల కోసం పోరాడాల్సిందే: షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ ఆధ్వర్యంలో...సంవిధాన్ జిందాబాద్ సభ కోసం హైదరాబాద్కు తరలి వెళ్లిన మైనార్టీలుకాంగ్రెస్ పార్టీ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగంలో కీలక మార్పులు చేస్తూ మైనార్టీల హక్కులను హరించేందుకు కుట్రలు చేస్తున్నందున, ఈ పరిస్థితికి వ్యతిరేకంగా ముస్లిం మైనార్టీలు పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు.హైదరాబాద్లోని కులీ కుతుబ్షా గ్రౌండ్లో జరుగుతున్న ఈ సభకు ఆల్ ఇండియా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ ఘరి హాజరుకానుండడంతో, షాద్నగర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి మైనార్టీలు పెద్దఎత్తున తరలివెళ్లారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ ఆధ్వర్యంలో సభకు వెళ్లే వాహనాలకు కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి ఎమ్మెల్యే శంకర్ ర్యాలీని ప్రారంభించారు.ఎమ్మెల్యే శంకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ:బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగంలోని మౌలిక హక్కులను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నందున, మైనారిటీలు తమ హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా మైనారిటీల హక్కులను పరిరక్షించేందుకు కృషి చేస్తుందని చెప్పారు.మైనారిటీ యువతీ యువకులు సభలో పాల్గొని తమ శక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు.మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ నియోజకవర్గంలోని మైనారిటీ సోదరులను సభలో పాల్గొనడానికీ, హక్కుల కోసం నిలబడడానికీ స్ఫూర్తి కలిగించడమే తమ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమం మైనారిటీల హక్కుల కోసం జరుగుతున్న పోరాటంలో కీలక ఘట్టంగా నిలుస్తుందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు.

## కామ్రేడ్ సింగారం నరసింహ మృతి పార్టీకి తీరని లోటు

-నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట కు చెందిన సింగారం నరసింహ ఉమ్మడి నల్గొండ జిల్లా వెల్మజాల గ్రామ వాస్తవ్యులు తరతరాల నుండి చాలా సంవత్సరాలనుండి భారత కమ్యూనిస్టు పార్టీ లో పని చేస్తున్న కుటుంబం వారిది తదనుగుణంగా జగద్గిరిగుట్ట అంజయ్య నగర్ శాఖ లో సభ్యత్వం తీసుకొని నాటినుండి నేటి వరకు పార్టీకి ఒక నిబద్ధతతో పని చేసిన కార్యకర్త నరసింహ.ఒక సందర్భంలో శాఖ సహాయ కార్యదర్శిగా కూడా పని చేసారు.పెద్దలు ఎత్తిన ఎర్ర జండాను తన భుజాలపై మోస్తూ బడుగు జీవుల బతుకుల్లో వెలుగులు నింపేందుకు నిరంతరం శ్రమించి ఎప్పుడు ఒక కొత్త ఆలోచనలతో ప్రజలకు జెండాను దగ్గర చేసే విధంగా వినూత్న ఆలోచనలు చేసే వారు సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న వారి పూర్వీకుల ఉద్యమ స్ఫూర్తి తో మలిదశ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన వంతుగా ఉద్యమంలో పాల్గొని తనదైన శైలిలో ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను తెలిపిన నరసింహ కృషిని పార్టీ ఎన్నడూ మరువలేదు.ఒక సందర్భంలో ప్రజానాట్య మండలి సభ్యునిగా కళాకారునిగా ప్రజా సమస్యలపై తనదైన శైలిలో నటనను ప్రదర్శించిన నరసింహ నేడు తను మన మద్యలో లేకపోవడం పార్టీ శ్రేణుల్లో తీరని దిగ్భ్రాంతిని కలిగించింది.జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మండల సహాయ కార్యదర్శి కత్తుల దుర్గయ్య, శాఖా కార్యదర్శి వెంకటేష్,ప్రవీణ్,రాములు,సీనియర్ నాయకులు దప్పు రామస్వామి, బాబు,వెంకన్న,పార్టీ శ్రేణులు, తదితరులు నివాళులు అర్పించారు.

## అంబరాన్నంటిన సిపిఐ శ్రేణుల సంబురాలు

కార్పొరేషన్ ఏర్పాటుపై వెల్లువెత్తిన ఆనందం కార్పొరేషన్ కల సాకారం చేసుకున్న నేత 'కూనంనేని'
సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రజా గొంతుక న్యూస్ జనవరి 5 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం



)కొత్తగూడెం, పాల్వంచ జంట పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామాలను కలుపుతూ రాష్ట్ర ప్రభుతం కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఏజెన్సీ ప్రాంతాలకు జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం కార్పొరేషనుగా మార్పు చెందుతుండటంతో నగరాలకు ధీటుగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది అవకాశాలు మెరుగుపడే అవకాశాలు ఏర్పడనున్నాయి. కార్పొరేషన్ ఏర్పాటుపై పట్టుబట్టి సాధించిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుకు అన్ని వర్గాల ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. కార్పొరేషన్ ప్రకటన వెలువడటంతో సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం సంబరాలు జరిపారు. బాణ సంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు, స్వీట్లు పంచి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు ఎమ్మెల్యే కూనంనేని కల అని, కార్పొరేషన్ ఏర్పాటుపై ద్రుష్టి సారించిన కూనంనేని ఏడాది కాలంగా ప్రభుత్వ పెద్దలతో జరిపిన చర్చలు, సంప్రధింపులు ఫలితాన్నిచ్చాయని అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటై వల్ల జంటపట్టణాలు, సుజాతనగర్ మైదాన ప్రాంత గ్రామాలతోపాటు పరిసర పాతాలు సమగ్రంగా అభివృద్ధి సాధిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, మాచర్ల శ్రీనివాస్, పొలమూరి శ్రీను, దుర్గ, ధర్మరాజు, సత్యనారాయణాచారి, రామమూర్తి, యాకుబ్, బండి రమేష్, ఖయూమ్, లక్ష్మి, అజయ్, యాంధ్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి పేరు, ప్రతిష్టల కోసమే పనిచేయాలి

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

వైద్యరంగంలో అడుగుపెట్టాక సేవలపై పూర్తిగా దృష్టి సారించాలని, మంచి సేవలతోనే పేరు ప్రతిష్టలు వస్తాయని వాటికోసం పరితపించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం స్థానిక బుగ్గారెడ్డి హాస్పిటల్ మొదటి వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీఖాన్ బాబర్, కేషంపేట మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించిన వైద్యులకు సిబ్బందికి బహుమతులు అందజేశారు.కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ప్రసంగంఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, "బుగ్గారెడ్డి ఆసుపత్రి యాజమాన్యం మనోహర్ రెడ్డి, ఆయన కుమారుడు డాక్టర్ అనురాగ్ రెడ్డి అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవి," అని కొనియాడారు. "సామాజిక సేవలో భాగంగా కూడా ఎంతోమందికి ఉచితంగా వైద్య సేవలు అందించడం గొప్ప విషయం," అని అన్నారు.వైద్యాన్ని వ్యాపారంగా చూడకూడదని, ఈ సమాజంలో దేవుడు ప్రాణాలు పోస్తే, డాక్టర్లు వాటిని రక్షిస్తారని, వైద్యులకు ఎంతో గొప్ప పేరు ఉందని అన్నారు. ఆస్పత్రిలో నాణ్యమైన సేవలు అందించి, పేద ప్రజలకు వైద్య సేవలు అందుబాటు ధరలో ఉండే విధంగా చూడాలని కోరారు.ఎమ్మెల్యే అభినందనలుమంచి సేవలు అందిస్తే పేరు, ప్రతిష్టలతో పాటు అన్ని కలిసి వస్తాయని, గత సంవత్సరం కాలంలో ఎన్నో సేవలు అందించి, మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్నందుకు ఆయన శుభాభినందనలు తెలిపారు. "ఇంత సహజ సిద్ధంగా ఉండే డాక్టర్ అనురాగ్ రెడ్డి పట్టణంలో మంచి పేరు సంపాదించుకున్నారు," అని ఎమ్మెల్యే అభినందించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం, డాక్టర్ అనురాగ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, వైద్య సిబ్బంది ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.




# గిరిజన సంక్షేమ శాఖను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

– షెడ్యూల్డ్ ట్రైబ్స్ జేఏసీ ఆరోపణ మూడవత్ రాంబల్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు లంబాడీ హక్కుల పోరాట సమితి డిమాండ్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో గిరిజన సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, గిరిజన సంక్షేమ శాఖకు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన విధులను విడుదల చేయ కుండా కాలయాపన చేస్తూ గిరిజనులను మోసం చేస్తోందని షెడ్యూల్డ్ ట్రైబ్ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో గిరిజన సంఘాలు ఆరోపించాయి.ముఖ్యమైన పాల్గొనేవారుఈ సమావేశంలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబల్ నాయక్, విశ్లవాత్ చందర్ నాయక్ (ప్రధాన కార్యదర్శి), తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, సహాయ కార్యదర్శి స్వరూప భాయి, తెలంగాణ ఆదివాసి ఎరుకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు, ప్రధాన కార్యదర్శి కుతాడి రవికుమార్, ఆదివాసి తోటి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఆత్రం యాదగిరి పాల్గొన్నారు.గిరిజన సంక్షేమ శాఖను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆరోపిస్తూ, గిరిజన సంక్షేమానికి కేటాయించిన నిధులను విడుదల చేయకుండా గిరిజనులను మోసం చేస్తోందని వారు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలు గిరిజన సంక్షేమ శాఖను నిర్లక్ష్యం చేస్తున్నాయి. ఈ ప్రభుత్వం కూడా అదే పద్ధతిని కొనసాగిస్తోందని ఆరోపించారు.గిరిజన సంఘాల ఆరోపణలు1. గిరిజన సంక్షేమ శాఖలో అవినీతి, అలసత్వం పెరిగిపోయిందని, ఉన్నత అధికారులు మరియు సాధారణ ఉద్యోగులు పని చేయకపోవడాన్ని వ్యతిరేకించారు.2. గిరిజన సంక్షేమ శాఖకు ప్రత్యేకంగా మంత్రిని నియమించకపోవడాన్ని విమర్శించారు.3. ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటుకు విభాగం నిర్లక్ష్యం చూపిందని, ఈ కౌన్సిల్ ఏర్పాటు చేయడం ద్వారా గిరిజన సమస్యలపై మరింత ద ృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.రుణాలు మరియు బిల్లులుగత ప్రభుత్వ హయాంలో ట్రైకార్ సంస్థ ద్వారా గిరిజనులకు మంజూరైన రుణాలు ఇప్పటికీ చెల్లించలేదని, వాటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, గత ఏడాదికి సంబంధించిన పెండింగ్ బిల్లులు కూడా ఇప్పటి వరకు చెల్లించబడకపోవడం రాష్ట్ర గిరిజన సంక్షేమం, అభివ ృద్ధి పై తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు.గురుకులాలు మరియు ఆశ్రమ పాఠశాలలుగిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో నాసిరకమైన భోజనాలు అందిస్తున్నాయని, అవి ఫుడ్ పాయిజన్ కారణంగా గిరిజన పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల కొరత, సరిపడా వసతుల లేకపోవడం కూడా ఒక ముఖ్యమైన సమస్యగా మారిందని వారు పేర్కొన్నారు.గిరిజన శాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలిట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ను వెంటనే ఏర్పాటు చేయాలిగిరిజన సంక్షేమ శాఖలో అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలిట్రైకార్ సంస్థకు ఇవ్వాల్సిన 219 కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేయాలి175 కోట్ల బెస్ట్ అవైలబుల్స్ పథకానికి సంబంధించిన నిధులను విడుదల చేయాలిరాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ఉద్యమం గురించి హెచ్చరించారు. "ఈ డిమాండ్లను ప్రభుత్వం అనుసరించకపోతే, షెడ్యూల్డ్ ట్రైబ్ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతాం" అని స్పష్టం చేశారు.

# డి 36 కాలువను తనిఖీ

:-తనిఖీ చేసిన కొత్త కళ్యాణ్ కుమార్ రావు ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/జనవరి 06:-



కొల్లాపూర్ నియోజక వర్గ నాయకుడు జననేత రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు, సూచన మేరకు చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్, ఆధ్వర్యంలో %ణ%36 కాలువలో గోడలను తొలగిస్తున్న లష్కర్ లు మరియు రైతులు కలిసి చివరి ఆయకట్టు రైతుల సమస్య పరిష్కారం దిశగా రెండవ తేదిన మంత్రి జూపల్లి కృష్ణారావు చిన్నంబావి మండలంలోని లిఫ్ట్ ఇరిగేషన్ ను సందర్శించి పొలాలకు నీరు అందడం లేదు అని చివరి ఆయకట్టు రైతులు మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అనంతరం జూరాల నీళ్లు వదలమని ఆదేశించి కాలువలో ఎలాంటి గోడలు కానీ అడ్డంకులు కానీ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అధికారులు తక్షణమే స్పందించి నీళ్లు వదలడం జరిగింది. అదేవిధంగా చివరి ఆయకట్టు పొలాలకు నీళ్లు రావడం లేదని రైతులు కొత్త కళ్యాణ్ రావు, కు తెలియజేశారు. రైతులకు ఇచ్చిన మాట కోసం కాలువ ప్రయాణం చేసి అందులో ఉన్న గోడలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ క్రీడలకు ముఖ్య అతిథులుగా తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులకు ఆహ్వానం

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ కొందుర్గు వారు నిర్వహిస్తున్న 18వ రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు ముఖ్య అతిథులుగా రావలసిందిగా కేశంపేట మండల మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులను ఆహ్వానించారు. ఈ ఆహ్వానం కొందుర్గు వాలీబాల్ ఆర్గనైజర్స్ జిల్లెల్ల ప్రవీణ్, బండమీది నిరంజన్, అందజేశారు. తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, వారిలోని క్రీడా ప్రతిభను వెలికి తీసే ప్రయత్నంలో ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వారి సేవలు గ్రామీణ క్రీడా అభివృద్ధికి అపారమైనదని యూత్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా కొందుర్గు మండల ప్రజలు, క్రీడాకారులు, యూత్ అసోసియేషన్ తరఫున తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పంచాయతీ ఎన్నికల బీసీల సదస్సు పాల్గొన్న జనగామ తీన్మార్ మల్లన్న టీం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో రిటైర్డ్ కలెక్టర్ డాక్టర్ చిరంజీవిలు ఆధ్వర్యంలో మరియు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి తీన్మార్ మల్లన్న నేతృత్వంలో మరియు తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్ష కొరకు పోరాటం చేసినటువంటి మలిదశ ఉద్యమకారుడు అయినటువంటి గౌడ సామాజిక వర్గానికి చెందినటువంటి గౌడల ముద్దుబిడ్డ ముద్దుబిడ్డ మరియు పిడి యాక్ట్ కింద తొలి కేసును ఎదుర్కొన్నటువంటి డాక్టర్ చెరుకు సుధాకర్ సార్ ఆధ్వర్యంలో జరిగినటువంటి సభలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులతో కలిసి ఘట్కేసర్ ప్రాంతంలో ఉన్నటువంటి ఓ వేడుకల మందిరంలో బీసీల పంచాయతీ ఎన్నికల సదస్సులో మల్లన్న టీం సభ్యులతో జరిగినటువంటి సమావేశంలో బీసీలు రానున్న రోజుల్లో ఎలా పంచాయతీ ఎలక్షన్స్ లో గెలుపొందాలి అనే అంశంపై సదస్సులో తీన్మార్ మల్లన్న జనగాం జిల్లా కన్వీనర్ తుప్పతి శ్రీనివాస్ బచ్చన్నపేట మండల తీన్మార్ మల్లన్న టీం సభ్యులు మచ్చ సందీప్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# రౌడీ షీటర్స్ కు కౌన్సెలింగ్ నిర్వహించిన..ఎస్ ఐ.దీకొండ రమేష్



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్స్,సస్పెక్ట్ షీటర్స్‌కు పోత్కపల్లి ఎస్సై .దీకొండ రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై .దీకొండ రమేష్ మాట్లాడుతూ,, జీవన విధానంతో పాటు, ప్రస్తుత వారి కుటుంబం స్థితిగతులను గురించి అడిగి తెలుసుకుని, గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారు నేర ప్రవృత్తిని వీడి మంచి ప్రవర్తనతో జీవించాలన్నారు. శాంతి భద్రతలకు మరియు ప్రజల స్వేచ్ఛ, హక్కులకు భంగం కలిగిస్తూ వారిపై దాడులకు పాల్పడితే సహించేది లేదని, తీరు మారకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, షీటర్లపై పిడి యాక్ట్ పెట్టేందుకు సైతం వెనకాడమన్నారు. ప్రతి 6 నెలలకు ఒక్కసారి చెడు ప్రవర్తన కలిగిన వారిని బైన్డోవర్ చేయడం వలన వారిపై పోలీస్ నిఘా ఉంటుంది కాబట్టి వారి కదలికలు ప్రవర్తన గురించిన విషయాలు తెలుసుకొవడం జరుగుతుంది. బైండొవర్ కాలంలో ఏదైనా నేరం కు పాల్పడినట్లు అయితే జరిమానా తో పాటు గా జైలు శిక్ష కూడా పడడం జరుగుతుంది. ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలి, చట్టవిరుద్ధంగా పని చేసే వారి పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తామని, సమాజానికి హాని కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# ఆర్.ఎం.పి, పి.ఎం.పి ల నూతన కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల ఆర్ఎంపి పి.ఎం.పి మండల సభ్యుల ఆధ్వర్యంలో అధ్యక్షునిగా బండారి. ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఆర్.ఎం.పి పి.ఎం.పి మండలఅధ్యక్షులుగాఎన్నుకున్నందుకు సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వంతో మాట్లాడి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా దొందుల ఉమామహేష్,గౌరవ అధ్యక్షులుభైరగోనికనకగౌడ్,సెక్రటరీరాపల్లిచక్రపాణి,కోశాధికారినారాప్రసాద్,కార్యవర్గ సభ్యులు,ఇటికలాఅభినయ్,కొంతంరాము,మాదూరిరమణాతం,బాత్తులరాజేందర్,ఎలికట్టేశ్రీనివాస్‌గౌడ్,సీనియర్,నాయకులుఅల్లిఉమాకాంతం,కేతోజుభాస్కర్,మంతెన రమేష్,ఏఎం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత పశు వైద్య శిబిరం




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండలం ,కొన్నే గ్రామంలో సోమవారం రోజున ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది అని విజయ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం కొన్నే అధ్యక్షుడు ఎలికట్టె శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు మరియు ఎదకురాని పశువులకు చికిత్సలు మరియు దూడలకు నట్టల నివారణ మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది . గ్రామ పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోగలరు. ఈ శిబిరం నిర్వహించే స్థలం బీరప్ప గుడి దగ్గరకు పశువులను తీసుకు రాగలరు అని తెలియజేశారు.